కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ బుధవారం 2 అక్టోబర్ 2024

సంపుటి: 14, సంచిక: 181, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

త్వరలో కానిస్టేబుల్ నియామక పక్రియ

హోం మంత్రి వంగలపూడి అనిత వెల్లడి



2

తిరుమల చేరుకున్న పవన్

రోడ్డు మార్గాన తిరుమలకు చేరిక

2

సోలార్, విండ్ పవర్ ఉత్పత్తితో...

రాయలసీమలో 7.5 లక్షల ఉద్యోగాలు

చేయరాని నేరాలు చేసిన వైసీపీని వదిలే ప్రసక్తే లేదు

పెన్షన్ల పంపిణీలో చంద్రబాబు ఆగ్రహం

కర్నూలు అక్టోబర్ 1(నిఘా న్యూస్) గత వైసీపీ ప్రభుత్వంపై ఏపీ సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం కర్నూలు జిల్లా పుచ్చకాయలమడలో ఏర్పాటు చేసిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా గత వైసీపీ ప్రభుత్వ తీరును ఎండగట్టారు. వైఎస్ జగన్ పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్లను రూ. 4 వేలకు పెంచాం. అధికారులు ప్రతి నెలా ఒకటో తేదీన మీ ఇంటికి వచ్చి పెన్షన్ అందించేలా చర్యలు తీసుకుంటున్నాం. ఇదే విధంగా భవిష్యత్ లో కూడా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం కొనసాగుతుంది. గత వైసీపీ పాలనలో ఉద్యోగులకు కూడా జీతాలు సరిగ్గా ఇవ్వలేదు. కానీ, కూటమి పాలనలో అలాంటి సమస్యే లేదు. వారికి ప్రతి నెలా జీతాలు, పెన్షన్లను చెల్లిస్తున్నాం. రాయలసీమను అభివృద్ధి చేసి తీరుతాం. ఈ ప్రాంతాన్ని గ్రీన్ ఎనర్జీ హబ్‌గా తీర్చిదిద్దుతాం. వర్క్ ఫ్రమ్ హోమ్‌కు శ్రీకారం చుట్టాలనుకుంటున్నాం. గ్రామాల్లో వర్క్ స్టేషన్లను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తాం. సోలార్, విండ్ పవర్ ..మిగతా 2లో

పాకిస్తాన్ మద్దతుదారు... కాంగ్రెస్‌ను నమ్మకండి

దేశభక్తిని దెబ్బ తీస్తున్న కాంగ్రెస్

- పాక్ ఆక్రమిత ప్రాంతాన్ని వెనక్కి తెస్తామని ఎన్నడైనా చెప్పిందా
- తప్పుడు వాగ్దానాలతో తప్పుదోవ పట్టిస్తున్న కాంగ్రెస్
- దేశం కోసం ఎన్డీఏ నిర్ణయాలను వ్యతిరేకించింది
- దేశంలోని సమస్యలను పరిష్కరించడంలో విఫలం
- కాంగ్రెస్ కుట్రలను భగ్నం చేయాలని పిలుపు
- హర్యానా ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ విమర్శలు

ఆర్టికల్ 370ని పునరుద్ధరిస్తామన్న కాంగ్రెస్ జమ్మూకశ్మీర్‌లో పూర్తి స్థాయి రాజ్యాంగాన్ని అమలు చేయాడాన్ని వ్యతిరేకించింది

చండీగఢ్ అక్టోబర్1(నిఘా న్యూస్) హస్తం పార్టీ అన్ని తప్పుడు వాగ్దానాలే చేస్తుంటుందని కాంగ్రెస్ పార్టీపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. హరియాణా అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పాల్వాల్‌లో నిర్వహించిన ప్రచారంలో పాల్గొన్న ప్రధాని ప్రతిపక్షంపై నిప్పులు చెరిగారు. దేశం కోసం ఎన్డీఏ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలన్నింటినీ కాంగ్రెస్ వ్యతిరేకించింది. అయోధ్య నిర్మాణంలోనూ అడ్డు చెప్పింది. జమ్మూకశ్మీర్‌లో పూర్తి స్థాయిలో రాజ్యాంగాన్ని అమలు చేయాడాన్ని వ్యతిరేకించింది. పార్లమెంట్, విధాన సభల్లో మహిళలకు రిజర్వేషన్లను నిరాకరించింది. కాంగ్రెస్ దేశంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో విఫలమైంది. కానీ, తమ కుటుంబాన్ని మరింత బలోపేతం చేయడానికి శ్రమించిందని కాంగ్రెస్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రజల్లోని దేశభక్తిని నాశనం చేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. ప్రజల్లో యూనిటీ ఎంత బలంగా ఉంటే.. కాంగ్రెస్ గెలుపు కూడా అంతే అసాధ్యం అని భావిస్తోంది. అందుకే దేశభక్తుల ఐక్యతను నాశనం చేసేందుకు ఆ పార్టీ తీవ్రంగా యత్నిస్తోంది. రాష్ట్రంలో భాజపా పదేళ్లుగా అధికారంలో ఉందని, ఇక ప్రజలు తమకు అధికారం అప్పగిస్తారని కాంగ్రెస్ భావిస్తోంది. గతంలో మధ్యప్రదేశ్ విషయంలోనూ ఇదే విధంగా అపోహ పడిరది. కాంగ్రెస్ పార్టీ తప్పుడు వాగ్దానాలు చేస్తోంది. సార్వత్రిక ఎన్నికల సమయంలోనూ ఇదే చేసింది. హరియాణాలోనూ తన వ్యూహాన్ని అమలు చేయాలని చూస్తోంది. వారి కుట్రను మనమంతా భగ్నం చేయాలని మోదీ పేర్కొన్నారు. కేంద్రం రద్దు చేసిన ఆర్టికల్ 370ని తిరిగి తీసుకువస్తామని కాంగ్రెస్ చెబుతోంది. కానీ, పాక్ ఆక్రమిత ప్రాంతాన్ని (పీవోకే) ..మిగతా 2లో

మూసీ మీద చర్చకు నీ అయ్యను రమ్మను

అమెరికాలో చదువుకున్నావ్ నీకు కామన్ సెన్స్ ఉందా

మానవత్వం ఉన్న వారు మూసీ ప్రక్షాళనకు మద్దతు ఇస్తారు

కేటీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి తీవ్ర విమర్శలు

హైదరాబాద్ అక్టోబర్ 1(నిఘా న్యూస్) అమెరికాలో చదువుకున్నావు అసలు నీకు కామన్ సెన్స్ ఉందా అంటూ మాజీ మంత్రి కేటీఆర్ పై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శివాలెత్తారు. అంతటితో ఆగక మూసీ మీద చర్చకు నీ అయ్యను రమ్మను కేటీఆర్ అంటూ సవాల్ విసిరారు మంత్రి. దీనితో మూసీ ప్రక్షాళన వేదికగా, కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ మధ్య రాజకీయ విమర్శలు జోరందుకున్నాయి. హైదరాబాద్ నగరంలోని మూసీ పరివాహక ప్రాంతాల్లో ఆక్రమణలపై రాష్ట్ర ప్రభుత్వం పూర్తి దృష్టి సారించింది. మూసీ సుందరీకరణకై ప్రక్షాళన చేసేందుకు మూసీ రివర్ ఫ్రంట్ డెవెలప్‌మెంట్ కార్పొరేషన్ పక్కా ప్లాన్‌తో ముందుకు వెళ్తోంది. మూసీ పరివాహక ప్రాంతంలో 55 కి.మీ పరిధిలో మొత్తం 40 వేల ఆక్రమణలను అధికారులు గుర్తించారు. తాజాగా వాటి కూల్చివేతలను ..మిగతా 2లో

తెలుగు రాష్ట్రాలకు కేంద్ర సాయం

ఆంధ్రప్రదేశ్‌కు రూ.1,036 కోట్లు, తెలంగాణకు రూ.416.80 కోట్లు వరద ప్రభావిత ప్రాంతాలకు రూ.5,858.60 కోట్లు విడుదల

2

మద్యం షాపుల విధి విధానాలు ఖరారు

తొమ్మిది వరకు దరఖాస్తుల స్వీకరణ

11న రాష్ట్ర వ్యాప్తంగా మద్యం షాపులపై లాటరీ

పర్మిట్ రూములు, బెల్ట్ షాపులకు అనుమతి లేదు

అమరావతి అక్టోబర్ 1(నిఘా న్యూస్) ఆంధ్రప్రదేశ్‌లో కొత్త మద్యం పాలసీ పక్రియ ప్రారంభమైంది. ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్ వివరాలు ప్రకటించారు. మంగళవారం నుంచి 9వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్టు తెలిపారు. 11వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా మద్యం షాప్‌లకు లాటరీలు నిర్వహించనున్నట్టు వెల్లడిరచారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 3,396 మద్యం షాపులకు నోటిఫికేషన్ విడుదల్కెందని చెప్పారు. ఇక ప్రీమియర్ షాపులకు, గీత ..మిగతా 2లో

మూసీలో మొదలైన కూల్చివేతలు

ఖాళీ చేసిన వారి ఇళ్ల కూల్చివేత ప్రారంభం

పోలీస్ బందోబస్తు మధ్య కొనసాగుతున్న పనులు

ఖాళీ చేసిన వారిని డబుల్ ఇళ్లకు తరలింపు

హైదరాబాద్ అక్టోబర్ 1(నిఘా న్యూస్) మూసీ పరివాహక ప్రాంతాల్లో కూల్చివేతలు మొదలయ్యాయి. చాదర్‌ఘాట్ శంకర్ నగర్ బస్తీలో కూల్చివేతలను మంగళవారం అధికారులు ప్రారంభించారు. ఇళ్ళు ఖాళీ చేసిన వాటిని అధికారులు కూల్చివేస్తున్నారు. ఎలాంటి అవాంతరాలు జరుగకుండా భారీగా పోలీసులను మోహరించారు. దాదాపు 140 ఇళ్లు ఖాళీ అయ్యాయి. ఇళ్లు ఖాళీ చేసిన వారికి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం డబుల్ బెడ్ రూం ఇళ్లను కేటాయించినట్లు సమాచారం. ఈ క్రమంలో మలక్‌పేట పరిధిలోని శంకర్‌నగర్‌లో మూసీ రివర్‌బెడ్‌లోని ఇళ్ల కూల్చివేతలను అధికారులు చేపట్టారు. ఇక్కడ స్వచ్ఛందంగా ఖాళీ చేసిన నిర్వాసితుల ఇళ్లను కూల్చివేస్తున్నారు. వీధులు ఇరుకుగా ఉండటంతో కూలీల సహాయంతో కూల్చివేతలు కొనసాగిస్తున్నారు. నిర్వాసితులను రెండు పడక గదుల ఇళ్లకు తరలిస్తున్నారు. నిర్వాసితుల సామగ్రి తరలింపునకు వాహనాలను ఏర్పాటు చేశారు. మరోవైపు అంబర్‌పేట్ నియోజకవర్గం గోల్నాక డివిజన్ తులసి రామ్ నగర్‌లో మూసీ పరీవాహక ప్రాంత వాసులను భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించనున్నారు. ఈ కూల్చివేతలపై స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ స్పందించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మండిపడ్డారు. మా ఇళ్లు కూల్చడానికి వీరీరు ఎవరు, ఇళ్లు కూల్చి ఇక్కడ పార్కులు కడతారా అని ప్రశ్నించారు. కాగా మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్‌ను తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌ను వరదల ..మిగతా 2లో

శ్రీవారి లడ్డూ వ్యవహారంలో...

సిట్ దర్యాప్తు నిలిపివేత

సుప్రీంలో విచారణ కారణం: డీజీపీ

అమరావతి అక్టోబర్1(నిఘా న్యూస్) తిరుమల లడ్డూ కల్తీ వివాదం దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. లడ్డూ కల్తీ వ్యవహారంపై సిట్ దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతోంది. మరోవైపు సుప్రీంకోర్టులో సైతం విచారణ జరుగుతోంది. ఈ క్రమంలో ..మిగతా 2లో

మంటల్లో స్కూల్ బస్సు

25 మంది చిన్నారుల మృతి

2

కోల్‌కతాలో మళ్ళీ... ఆందోళనకు దిగిన డాక్టర్లు

మమతా బెనర్జీ హామీలపై వైద్యుల అనుమానం

2

తెలుగు రాష్ట్రాల్లో... నేటి నుండి విద్యార్థులకు సెలవులు

తిరిగి 14న తెరుచుకోనున్న పాఠశాలలు

2

ఫ్యామిలీ డిజిటల్ కార్డుల సర్వేపై సమీక్ష

కలెక్టర్లతో మంత్రి పొంగులేటి, సీ.ఎస్ శాంతికుమారి విడియో కాన్ఫరెన్స్

సంగారెడ్డి ఆగష్టు 1(నిఘా న్యూస్) రాష్ట్రంలో ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీ కోసం ప్రయోగాత్మకంగా ఈ నెల 3 వ తేదీ నుండి పైలెట్ ప్రోగ్రామ్ కింద చేపట్టనున్నా మని ప్రయోగాత్మక ఈ సర్వేను పక్కాగా జరిపించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీని వాస్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి సూచించారు. మంగళవారం రాష్ట్ర అధికారిక కార్యలయం నుంచి విడియో జిల్లా కలెక్టర్ల తో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సంధర్భంగా రెవెన్యు శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూఫ్యామిలీ డిజిటల్ కార్డుల సర్వే, నగరాలు, పట్టణ ప్రాంతాల విస్తరణ ప్రతిపాదనలు, భూముల క్రమబద్ధీకరణ (ఎల్ఆర్ఎస్) దరఖాస్తుల సత్వర పరిష్కా రం, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపులు అర్హులైన లబ్ధిదారుల ఎంపిక, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు సజావుగా జరుగాలని తెలిపారు.డిజిటల్ కార్డుల జారీ కై ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రెండు గ్రామాలలో ప్రయోగాత్మక సర్వే నిర్వహించాలన్నారు. అర్బన్ నియోజకవర్గాలై యితే,రెండు వార్డులు/డివిజన్లు ఎంపిక చేయాలని సూచించారు. ఇంటింటి పరిశీలన చేపట్టి, ప్రతి కుటుంబా నికి సంబంధించిన వివరాలను సమగ్రంగా పరిశీలించాలన్నారు.ఈ నెల 8వ తేదీ నాటికి సర్వేను పూర్తి చేయాలని సూచించారు.9 న స్క్రూటినీ జరిపి, 10న సర్వేకు సంబంధించిన అన్ని అంశాలతో సమ గ్ర నివేదిక పంపించేలా చర్యలు ఉండాలని పేర్కొన్నారు.కలెక్టర్లకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. ప్రతి కేంద్రంలోనూ అవసరమై న మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఎలాంటి సమస్యలు, ఇబ్బందులకు తావులేకుండా ధాన్యం సేకరణ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని అన్నారు.జిల్లా కేంద్రం నుంచి కలెక్టర్ అదనపు కలెక్టర్లు చంద్ర శేఖర్, మాధురి, డి పి ఓ సాయిబాబా, మునిసిపల్ కమిషనర్లు, ఆర్ డి ఓ లు,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

కూకట్పల్లి జోన్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ గా పనిచేసి పదవి విరమణ పొందిన గనగాని శ్రీధర్ గౌడ్ ని తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి మీడియా సెల్ రాష్ట్ర అధ్యక్షుడు బి వెంకటేశ్వర్లు ఘనంగా సన్మానించారు.

హైదరాబాద్ అక్టోబర్ 1 (నిఘా న్యూస్)

ప్రతి పదార్థాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.మొహిద్దిన్ భాష

చంద్రగిరి అక్టోబర్ 1(నిఘా న్యూస్) పాకాల మండలం పాకాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా జీరో వేస్ట్ అనే అంశంపై పాకాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.మొహిద్దిన్ భాష అధ్యక్షతన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి అన్ని రకాల పదార్థాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఆహార పదార్థాలు రోజువారి పదార్థాలు వినియోగించి పదార్థాలను మరొక పదార్థం తయారు చేయడానికి వినియోగించాలని సూచించారు. స్వచ్ఛతను సంపూర్ణ ఆరోగ్యంతో జీవనం సాగించడానికి జాతిపిత మహాత్మా గాంధీజీ ఆశయాలను సాధించడానికి ప్రతి ఒక్కరూ ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్ లు గుర్తించుకోవాలన్నారు.విద్యార్థులందరూ సేవా కార్యక్రమంలో పాల్గొనే విధంగా అలవాటు చేసుకోవాలన్నారు.

దేవాలయాల జోలికి వస్తే ఊరుకునేది లేదు

ఎమ్మెల్యే నాగరాజు వ్యాఖ్యలను ఖండించిన జిల్లా అధ్యక్షులు రవికుమార్

వరంగల్ అక్టోబర్ 1(నిఘా న్యూస్) వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను ఖండించిన వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్. ఉనికి కోసమే వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్నాడని, పోలీస్ ఆఫీసర్ గా చేసిన, ఎమ్మెల్యేగా గెలిచిన ప్రజలు కానీ సమాజం గుర్తించకపోవడంతోనే, ఐడెంటి క్రైసిస్ లో భాగంగా ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నాడని గంట రవికుమార్ ఎమ్మెల్యే పై ధ్వజమెత్తారు. కాంగ్రెస్లో కొంతమంది రాజకీయ నాయకులు వివాదాస్పద వ్యాఖ్యలు చేసి చర్చల్లోకి వచ్చి టీవీలలో పేపర్లో కనిపించడం ఒక సాంప్రదాయంగా మార్చుకున్నారు. వీళ్ళందరూ హిందూ సమాజం పైన హిందూ దేవి దేవతల పైన హిందూ దేవాలయాల పైన ఇలాంటి వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం పరిపాటిగా మారింది. గుడి గురించి మాట్లాడిన ఎమ్మెల్యే నాగరాజు చర్చి మసీదు మదర్సా ల గురించి మాట్లాడే దమ్ముందా...? భారతదేశ ప్రాచీన ఆత్మ దేవాలయం. భారతదేశంలో జ్ఞానబోధ ప్రారంభమైంది గుడి నుండి బడులు లేని కాలంలో కూడా భారతదేశంలో విద్యను గుడి కేంద్రంగానే నేర్పించేవారు.సుప్రీంకోర్టు తీర్పును సైతం వ్యతిరేకించడం ఎమ్మెల్యే నాగరాజు మానసిక స్థితిని తెలియజేస్తుంది. సుప్రీంకోర్టు తీర్పును సైతం గౌరవించాలన్న ఇంగిత జ్ఞానం లేని వ్యక్తి ప్రజాప్రతినిధి కావడం దురదృష్టకరమని బేషరతుగా క్షమాపణ చెప్పకపోతే తీవ్రపరిమాణలు వుంటాయని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ హెచ్చరించారు.

అభ్యాస స్కూల్లో బతుకమ్మ సంబరాలు

వరంగల్ అక్టోబర్ 1(నిఘా న్యూస్) వరంగల్ నగరంలోని శంభునిపేట అభ్యాస స్కూల్ లో బతుకమ్మ పండగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మీర్జా అఖిల్ఉల్లాబేగ్ బతుకమ్మ ఉత్సవాలను ప్రారంభించారు. అనంతరం ఉత్తమ బతుకమ్మలు పేర్చిన విద్యార్థినులకు కరస్పాండెంట్ బహుమతులు అందజేశారు.

తెలుగు రాష్ట్రాల్లో... నేటి నుండి విద్యార్థులకు సెలవులు

తిరిగి 14న తెరుచుకోనున్న పాఠశాలలు

అమరావతి/హైదరాబాద్ అక్టోబర్ 1(నిఘా న్యూస్) తెలుగు రాష్ట్రాల్లో స్కూళ్లకు బుధవారం నుంచి దసరా సెలవులు ప్రారంభం కానున్నాయి. బుధవారం అక్టోబర్ 2న గాంధీజయంతి కాగా, 3 నుంచి సెలవులు ప్రకటించారు. తిరిగి 14న స్కూళ్లు తెరచుకోనున్నాయి. ఇదే క్రమంలో ఏపీలో పాఠశాలలకు దసరా సెలవులను ప్రకటిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. టీచర్ల అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకొని దసరా సెలవుల తేదీలను ఒక రోజుకు ముందుకు మార్చారు. తొలుత అక్టోబర్ 4 నుంచి 13 వరకు సెలవులను ప్రకటించారు. ఉపాధ్యాయ సంఘాల నుంచి అభ్యర్థనలు రాగా ఈ సెలవులను అక్టోబర్ 3 నుంచి 13 వరకు మార్చారు. 14న పాఠశాలలు తిరిగి తెరుచుకోనున్నాయి. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయ్ రామరాజు ఉత్తర్వులు జారీ చేశారు. అక్టోబర్ నెలలో అటు తెలంగాణ, ఇటు ఆంధ్రప్రదేశ్ లోని స్కూళ్లు, పాఠశాలలకు సెలవులే సెలవులు ఉండనున్నాయి. ఈ సంవత్సరంలో అత్యధికంగా ఈ నెలలోనే ఎక్కువ పండుగలు వచ్చాయి. దసరా, దీపావళి పండుగలు ఒకే నెలలో రావడంతో విద్యార్థులకు భారీగా సెలవులు లభించాయి. ఈ రెండు పండుగల దృష్ట్యా అక్టోబర్ నెలలో ఏకంగా స్కూల్స్ 16 రోజుల పాటు మూతపడనున్నాయి. అక్టోబర్ 3 నుంచి 14 వరకు ఏపీలో దసరా సెలవులు ప్రకటించగా, అక్టోబర్ 2 నుంచి 14 వరకు ఏకంగా 13 రోజుల పాటు తెలంగాణ సర్కార్

దసరా సెలవులు ప్రకటించింది. తెలంగాణలో బతుకమ్మ సంబరాలు కూడా దసరా పండుగ ముందు ప్రారంభం కానున్నాయి. ఈ సంబరాలు మొత్తం 9 రోజులు ఉంటాయి. ఎంగిలి బతుకమ్మ పండుగ అక్టోబర్ 2న ఉండనుంది. ఆరోజు ఎలాగో గాంధీ జయంతి కాబట్టి, పాఠశాలలకు అఫీషియల్ హాలిడే. అక్టోబర్ 31న దీపావళి పండుగ సందర్భంగా స్కూల్స్, కాలేజీలకు సెలవు ఉంటుంది. అక్టోబర్ 20, 27 తేదీల్లో ఆదివారాలు కూడా కలిపి ఏకంగా ఈ నెల దాదాపుగా 16 రోజులు విద్యార్థులకు సెలవులు ఉంటాయి. అంటే అక్టోబర్లో స్కూల్స్ పని చేసేది కేవలం 14 రోజులు మాత్రమే.

మూసీలో మొదలైన కూల్చివేతలు

మొదటి పేజీ తరువాయి...

నుంచి రక్షించేందుకు, ఆక్రమణకు గురైన మూసీ నది పరివాహక ప్రాంతాలను పునరుద్ధరించి, కాలుష్య కోరల నుంచి మూసీని కాపాడేందుకు ప్రభుత్వం మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్కు శ్రీకారం చుట్టింది.అధికారులు ముందుగా మూసీ నది ఎఫ్టీఎల్ పరిధిని సర్వే చేశారు. అందులో దాదాపు 16 వేల నివాసాలు ఎఫ్టీఎల్ పరిధిలో ఉన్నట్లు తేలింది. అందులో పేద, మధ్యతరగతి వారు నివసిస్తున్నారు. దీంతో ప్రభుత్వం.. మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్లో భాగంగా ఎఫ్టీఎల్ పరిధిలో నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవిస్తున్న పేదలకు ఉచితంగా డబుల్ బెడ్రూమ్ ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించింది. అందుకోసం ఇప్పటికే జీఓ కూడా జారీ చేసింది. అయితే డబుల్ బెడ్రూమ్లు ఎవరికి ఇవ్వాలనే దానిపై తాజాగా రెవెన్యూ అధికారులు సర్వే చేసి.. గుర్తించి ఇళ్లపై గుర్తులు వేశారు. కాగా... ఇటీవల మూసీ నది పరివాహక ప్రాంతాల్లో అధికారులు పర్యటించి ఎఫ్టీఎల్ పరిధిలోకి వచ్చే ఇళ్లను గుర్తించి వాటిపై పెద్ద అక్షరాలతో పెయింట్ వేసిన విషయం తెలిసిందే. అయితే తమ ఇళ్లను కూల్చి వేస్తారంటూ ఆందోళన చెందిన స్థానిక ప్రజలను అధికారులపై తిరగబడ్డారు. దీంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అయితే డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తామని ప్రభుత్వం చెప్పినప్పటికీ పలువురు స్థానికులు ఆందోళనకు దిగారు. మూసీ రివర్ బెడ్లో ఉన్న ఇళ్లు, వాటి యాజమానుల వివరాలు నమోదు చేసేందుకు వచ్చిన అధికారులను పలు ప్రాంతాల్లో నివాసితులు అడ్డుకున్నారు. చివరకు భారీ పోలీసులు భద్రత నడుమ రెవెన్యూ అధికారులు ఇళ్లపై మార్క్ వేశారు. ప్రస్తుతం మరికొన్ని ప్రాంతాల్లో కూడా మార్క్ సర్వే ను అధికారులు కొనసాగిస్తున్నారు. పోలీసు భద్రత మధ్యే ఈ సర్వే సాగుతోంది. కూల్చివేయాల్సిన ఇళ్లకు అధికారులు మార్క్ వేస్తున్నారు. అక్కడి ప్రజలు ఇళ్లు ఖాళీ చేసిన వెంటనే అధికారులు ఆ ఇళ్లను కూల్చివేయ నున్నారు.

మద్యం షాపుల విధి విధానాలు ఖరారు

మొదటి పేజీ తరువాయి...

కులస్తులకు త్వరలో నోటిఫికేషన్ విడుదల చేస్తామని నిశాంత్ కుమార్ స్పష్టం చేశారు. దరఖాస్తు రుసుము రెండు లక్షల రూపాయలని ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్ తెలిపారు. మూడు విధానాల్లో దరఖాస్తుల స్వీకరిస్తామని, జనాభా ప్రాతిపదికన లైసెన్స్ ఫీజు రూ.50 లక్షల నుంచి రూ.85 లక్షల మధ్య ఉంటుందని క్లారిటీ ఇచ్చారు. ఎంఆర్పీ కంటే అధిక రేటు అమ్మితే చర్యలు తప్పవని హెచ్చరించారు. పర్మిట్ రూములకు, బెల్ట్ షాపులకు అనుమతి లేదని తెలిపారు. ప్రీమియర్ షాపులకు ఫీజును కోటిగా నిశాంత్ కుమార్ నిర్ధారించారు. మద్యం షాపుల నిర్వహణపై నిరంతరం నిఘా ఉంటుందని, స్కూల్స్, టెంపుల్స్ ఉన్న చోట వంద విరీటర్ల పరిధిలో ఎటువంటి మద్యం షాపులకు అనుమతి లేదని క్లారిటీ ఇచ్చారు. మద్యం షాపులు ఏ విధంగా ఏర్పాటు చేయాలన్న అంశంపై నూతన మద్యం పాలసీలో నిబంధనలను పొందుపరిచామని, బీసీల పేరుతో షాపులు వేరే వ్యక్తి తీసుకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి షాపులో ఖచ్చితంగా 2 సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్ స్పష్టం చేశారు. నాణ్యమైన మద్యంతో పాటు పేరొందిన బ్రాండ్స్ కూడా మద్యం షాపులో దొరుకుతాయని, ఎవరన్నా నాణ్యత లేని మద్యం విక్రయిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. కొత్త మద్యం పాలసీ విధానం ఈ నెల 12వ తేదీ నుంచి అమల్లోకి వచ్చే విధంగా ప్రయత్నం చేస్తున్నామని వివరించారు. ప్రభుత్వ మద్యం షాపుల్లో పనిచేస్తున్న సిబ్బందికి ఏ విధంగా న్యాయం చేయాలన్న దానిపై చర్చలు జరుపుతున్నామని తెలిపారు. కొత్త విధానం అమల్లోకి వచ్చేవరకు పాత విధానమే అమలులో ఉంటుందని ఆయన తెలిపారు. నూతన విధానం పాలసీలో సిండికేట్ అయ్యే అవకాశం లేదని విశ్వాసం వ్యక్తం చేశారు. 2017లో ఒక్కో షాపునకు 18 దరఖాస్తులు వచ్చాయని, ఇప్పుడు అంతకంటే ఎక్కువ వస్తాయని ఆశిస్తున్నట్టు నిశాంత్ కుమార్ తెలిపారు.

కోల్కతాలో మళ్ళీ... ఆందోళనకు దిగిన డాక్టర్లు

కోల్కతా అక్టోబర్ 1(నిఘా న్యూస్) కోల్కతలాలో జూనియర్ వైద్యులు మరోమారు ఆందోళనకు దిగారు. జూనియర్ వైద్యురాలి హత్యాచార ఘటనకు సంబంధించి బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఇటీవల నిరసనలు తెలిపిన వైద్య విద్యార్థులు ఇటీవల ఆందోళనలు విరమించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో జూనియర్ వైద్యులు మంగళవారం తిరిగి ఆందోళనలు చేపట్టారు. తమ భద్రతపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి సానుకూల వైఖరి కనిపించడం లేదని వారు ఆరోపించారు. మా భద్రతకు సంబంధించిన డిమాండ్లను నెరవేర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి సానుకూల వైఖరి కనిపించడం లేదు. సీఎం మమతా బెనర్జీ చర్చల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి ప్రయత్నాలు చేయడం లేదు. విధులకు శాశ్వతంగా విరమణ తెలిపి ఆందోళనలు కొనసాగించాలని నిర్ణయించాం అని డాక్టరలు పేర్కొన్నారు. అదేవిధంగా తమ డిమాండ్లపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకోకపోతే ఇది పూర్తిస్థాయిలో కొనసాగుతోందని ఆయన వెల్లడిరచారు. ఇక, సెంట్రల్ కోల్కతాలోని స్క్వేర్ కళాశాల నుంచి ధర్మతల వరకు బుధవారం జూనియర్ వైద్యులు మార్చ్కు పిలుపునిచ్చారు. తమతో పాటు ఈ మార్చ్లో పాల్గొనాలని ప్రజలను కోరారు. పశ్చిమబెంగాల్లోని ఆర్జీకర్ ప్రభుత్వ కళాశాల ఆసుపత్రిలో ఆగస్టు 9న జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. బాధితురాలికి న్యాయం చేయాలని వైద్య విద్యార్థులు నిరసనలు చేపట్టారు. ఈ ఘటన పెనుదుమారం రేపడంతో సుప్రీంకోర్టు దీన్ని సుమోటోగా స్వీకరించింది. ఈ క్రమంలో వైద్య విద్యార్థులు విధుల్లో చేరాలని సూచించింది. ఇక, బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీతో చర్చలు జరిపి తమ డిమాండ్లపై రాష్ట్ర ప్రభుత్వం హామీలు ఇవ్వడంతో 42 రోజులు కొనసాగించిన నిరసనలు విరమించి గతనెల 21న పాక్షికంగా విధుల్లో చేరారు. ఇదిలాఉండగా హత్యాచారానికి గురైన వైద్య విద్యార్థికి న్యాయం చేయాలనేది వైద్య విద్యార్థుల ప్రధాన డిమాండ్. ఇక, ఆరోగ్య కార్యదర్శి ఎన్ఎస్ నిగమ్ను విధుల నుంచి తొలగించడం, రాష్ట్రంలోని అన్ని వైద్య కళాశాలల్లో భద్రతా చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రుల్లో పోలీసుల రక్షణను పెంచాలని, శాశ్వత మహిళా పోలీసు సిబ్బందిని నియమించాలనేవి వారి డిమాండ్లు.

మూసీ మీద చర్చకు

నీ అయ్యను రమ్మను

మొదటి పేజీ తరువాయి...

సైతం ప్రారంభించారు అధికారులు. అయితే మూసీ పరివాహక ప్రాంతంలో గల ఆక్రమణదారులు మాత్రం నిరసనలు తెలుపుతున్న నేపథ్యంలో, ప్రభుత్వం వారికి డబుల్ బెడ్ రూమ్ గృహాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చింది. అయితే మూసీ ప్రక్షాళన పేరుతో ప్రభుత్వం చేస్తున్న చర్యల పట్ల బీఆర్ఎస్ ముందు నుండి విమర్శలు గుప్పిస్తోంది. అయితే కాంగ్రెస్ కూడా అదే స్థాయిలో ఎదురుదాడికి దిగింది. తాజాగా ఈ వ్యవహారానికి సంబంధించి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కొంచెం ఘాటుగానే బీఆర్ఎస్ పై విమర్శలు చేశారు. అంతేగాక డైరెక్ట్ గా మాజీ సీఎం కేసీఆర్ లక్ష్యంగా సైతం విమర్శలు ఎక్కుపెట్టారు. మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ గతంలో తాను మూసీ ప్రక్షాళన కోసం 11 రోజులు దీక్ష చేసినట్లు, మానవత్వం ఉన్న ప్రతి మనిషి మూసీ ప్రక్షాళనకు మద్దతు ఇస్తారన్నారు. ఇక్కడి ఆక్రమణలు తొలగించేందుకు ప్రజలను ఒప్పిస్తామని, అలాగే ప్రభుత్వం తగిన రీతిలో సాయం చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. ప్రతి బాధితుడికి న్యాయం చేస్తామన్నారు. ఇక బీఆర్ఎస్ పార్టీకి మానవత్వం లేదని, అందులో కేసీఆర్, కేటీఆర్ లకు అస్సలు లేదన్నారు. అమెరికాలో చదవుకున్నావ్ కేటీఆర్ అసలు నీకు కామన్ సెన్స్ ఉందా అంటూ ఘాటుగా ప్రశ్నించారు. త్వం ప్రజా సంక్షేమ పాలన సాగిస్తుంటే, మరో వైపు ఓర్వలేని బీఆర్ఎస్ ప్రజలను పలు విధాలుగా రెచ్చగొడుతుందన్నారు. అయితే ప్రజలు వారి మాటలు నమ్మే పరిస్థితిలో లేదని, ఇప్పటికైనా బుద్ధి మార్చుకోవాలని సూచించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు తాము పాటు పడుతుంటే అభివృద్ధిని అడ్డుకొనేందుకు బీఆర్ఎస్ శతవిధాలా ప్రయత్నిస్తుందన్నారు.

మంటల్లో స్కూల్ బస్సు

25 మంది చిన్నారుల మృతి

బ్యాంకాక్ అక్టోబర్ 1(నిఘా న్యూస్) థాయ్లాండ్ రాజధాని బ్యాంకాక్లో ఘోర ప్రమాదం చోటుచేసుకొంది. పాఠశాల విద్యార్థులు, వారి టీచర్ను తీసుకెళుతున్న ఓ బస్సు మంటల్లో చిక్కుకొంది. సెంట్రల్ ఉతాయ్ థాని ప్రావిన్స్ నుంచి తిరిగివస్తుండగా జరిగిన ఈ ఘటనలో మొత్తం 25 మంది చనిపోయి ఉంటారని భావిస్తున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో మొత్తం 44 మంది ప్రయాణిస్తున్నారు. థాయ్ల్యాండ్ ప్రధాని పేటోంగ్టార్న్ షినవత్రా మృతులకు సంతాపం తెలిపారు. విద్యార్థులు ట్రిప్కు వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకొంది. థాయ్ల్యాండ్ రవాణాశాఖ మంత్రి ఈ ప్రమాదం వివరాలను వెల్లడిరచింది. 'మొత్తం 44 మంది బస్సులో ప్రయాణిస్తున్నట్లు తెలిసింది. వీరిలో 38 మంది విద్యార్థులు, ఆరుగురు టీచర్లు ఉన్నారు. ఇప్పటివరకు 16 మంది విద్యార్థులు, ముగ్గురు టీచర్లను రక్షించారు. మిగిలిన వారి విషయంపై ఇంకా స్పష్టత లేదు" అని పేర్కొన్నారు. ఇటీరియర్ మంత్రి అనుతిన్ చర్నవిరకుల్ మాట్లాడుతూ మృతుల సంఖ్యను ఇంకా ధ్రువీకరించలేమని పేర్కొన్నారు. ఘటనా స్థలంలో దర్యాప్తు ఇంకా పూర్తి కాలేదన్నారు. ప్రమాదం నుంచి బయటపడిన వారి సంఖ్య ఆధారంగా 25 మంది చనిపోయి ఉండొచ్చన్నారు. ప్రమాదం జరిగి గంటలు గడుస్తున్నా, మృతదేహాలు ఇంకా బస్సులోనే ఉండిపోవడం గమనార్హం. ఈ ప్రమాదంపై ఆన్లైన్లో పోస్టు అయిన వీడియోల్లో బస్సు నుంచి నల్లటి పొగ, భారీగా మంటలు ఎగసిపడుతున్నట్లు తెలుస్తోంది. విద్యార్థుల వయస్సు ఇతర వివరాలు వెల్లడికావాల్సి ఉంది. ఒక ట్రెరు పేలిపోయినట్లు కొందరు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. సహాయక చర్యల్లో పాల్గొన్న ఓ సంస్థ తాము 10కిపైగా మృతదేహాలను చూసినట్లు ఫేస్బుక్లో పేర్కొంది.

తెలుగు రాష్ట్రాలకు

కేంద్ర సాయం

న్యూఢిల్లీ అక్టోబర్ 1 (నిఘా న్యూస్) దేశ వ్యాప్తంగా వరద ప్రభావిత ప్రాంతాలకు కేంద్ర హోం శాఖ రూ.5,858.60 కోట్లు విడుదల చేసింది. కేంద్ర ప్రభుత్వ వాటాలో భాగంగా స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫండ్ (ఎస్డీఆర్ఎఫ్), నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫండ్ (ఎన్డీఆర్ఎఫ్) నుంచి 14 రాష్ట్రాలకు ఈ మేరకు హోంశాఖ నిధులు మంజూరు చేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా పలు రాష్ట్రాల్లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన కేంద్ర బృందాలు.. నష్టాన్ని అంచనా వేస్తూ ఇచ్చిన నివేదిక మేరకు తక్షణసాయంగా ఈ నిధులు కేటాయించింది. కేంద్ర బృందాల నుంచి పూర్తిస్థాయి నివేదిక వచ్చిన తర్వాత మరిన్ని నిధులు మంజూరు చేయనున్నట్లు హోంశాఖ పేర్కొంది. ఆంధ్రప్రదేశ్కు రూ.1,036 కోట్లు, తెలంగాణకు రూ.416.80 కోట్లు మంజూరు చేసింది. అత్యధికంగా మహారాష్ట్రకు 1,492 కోట్ల వరద సాయం ప్రకటించింది.

పాకిస్తాన్ మద్దతుదారు...

కాంగ్రెస్ను నమ్మకండి

మొదటి పేజీ తరువాయి...

వెనక్కి తీసుకొస్తామని ఎన్నడ్కెనా చెప్పిందా ?పాకిస్థాన్కు మద్దతుగా ఉండే ఆ పార్టీ హరియాణా ప్రజల అభివృద్ధి కోసం ఆలోచించగలదా. అని ప్రశ్నించారు. కాగా హరియాణాలో అక్టోబరు 5న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. 8న ఫలితాలు వెలువడనున్నాయి. ఎన్నికల్లో విజయం సాధించేందుకు ఆయా పార్టీలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. ఎన్నికలకు కొద్ది సమయమే ఉండడంతో ప్రచారాన్ని ముమ్మరం చేశాయి.

శ్రీవారి లడ్డూ వ్యవహారంలో...

సిట్ దర్యాప్తు నిలిపివేత

మొదటి పేజీ తరువాయి...

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంగళవారం సంచలన నిర్ణయం తీసుకుం ది. కల్తీ నెయ్యి వివాదంపై సిట్ దర్యాప్తును తాత్కాలికంగా నిలిపివేసింది. సుప్రీం కోర్టులో విచారణ జరుగు తున్న నేపథ్యంలో ఈనెల 3వరకు సిట్ దర్యాప్తు నిలిపివేస్తున్నట్లు ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావు తెలిపారు. కాగా సోమవారం లడ్డూ వివాదంపై సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. దీనిపై స్వతంత్ర దర్యాప్తు సంస్థ చేత విచారణ జరిపించాలని వైవీ సుబ్బారెడ్డి తరపు లాయర్లు వాదించారు. దీనిపై అభిప్రాయం చెప్పాలని కేంద్రాన్ని ఇప్పటికే కోర్ట్ కోరింది. గురువారం మధ్యాహ్నం దీనిపై విచారణ జరగనుంది. ఈ నేపథ్యంలో సిట్ విచారణను తాత్కాలికంగా వాయిదా వేయాలని ప్రభుత్వం నిర్ణయించి నట్టు డీజీపీ ద్వారకా తిరుమలరావు ప్రకటించారు. వాస్తవానికి దర్యాప్తు ఆపాలని కోర్టు ఆదేశించలేదు. కానీ ప్రభుత్వ తరపు లాయర్ల సూచన మేరకు సిట్ విచారణ 3వ తేదీ వరకూ నిలిపి వేస్తున్నట్టు డీజీపీ స్పష్టం చేశారు. కేసు విచారణ నిష్పక్షపాతంగా జరుగుతుందని సర్వోన్నత న్యాయస్థానం పరిధిలో ఈ కేసు ఉన్న నేపథ్యంలో ఎక్కువ వివరాలు చెప్పలేమని తెలిపారు. అయితే ఇప్పటిదాక సిట్ క్షేత్రస్థాయిలో కొంతమేర దర్యాప్తు చేపట్టింది. టీటీడీకి నెయ్యి సరఫరా అవుతున్న విధానం, వినియోగిస్తున్న తీరు లాంటి అంశాలపై సిట్ దర్యాప్తు చేసింది. సర్వోన్నత న్యాయస్థానంలో 3న కేసు విచారణ జరుగుతుంది. ఆ తరువాత ధర్మాసనం డైరెక్షన్ మేరకు వ్యవహరిస్తామని ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావు తెలిపారు. తిరుమలలో విరీడియా సమావేశం నిర్వహించిన డీజీపీ,శ్రీవారి బ్రహ్మోత్సవాలకు విస్తృత బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఈ నెల 4 నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. ధ్వజారోహణం రోజు రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీఎం పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. బ్రహ్మోత్సవాల్లో సెక్యూరిటీకి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. సీసీ కెమెరాలు, మొబైల్ డివైజ్ ద్వారా ఫింగర్ ప్రింట్ టెక్నాలజీని వినియోగిస్తామన్నారు. ట్రాఫిక్, పార్కింగ్ విషయాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నామని ఆర్టీసీ అదనపు బస్సులు యాత్రికులకు అందుబాటులో ఉంటాయని డీజీపీ ద్వారకా తిరుమల రావు తెలిపారు.

తిరుమల చేరుకున్న పవన్

రోడ్డు మార్గాన తిరుమలకు చేరిక

తిరుమల అక్టోబర్ 1(నిఘా న్యూస్) తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో వినియోగించే నెయ్యి కల్తీ వ్యవహారం నేపథ్యంలో ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దీక్ష విరమణ కోసం తిరుమల చేరుకున్నారు. అయితే ఆయన పర్యటనలో స్వల్ప మార్పులు చోటుకున్నాయి. ముందుగా అనుకున్న ప్రకారం పవన్ అలిపిరి చేరుకుని మెట్ల మార్గంలో తిరుమల శ్రీవారిని దర్శించుకోవాల్సి ఉంది. అయితే ఉప ముఖ్యమంత్రి కాలిబాటన తిరుమలకు వెళ్లేందుకు పోలీసులు అనుమతి నిరాకరించారు. సెక్యూరిటీ సమస్య ఉన్న నేపథ్

విశాఖ ఉక్కుపై.. మోడీని ప్రశ్నించలేని బిజెపి నేతలు

- విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను ఆపాలి
- స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు కేటాయించాలి
- విశాఖ స్టీల్ ప్లాంట్ ను సెయిల్ లో విలీనం చేయాలి
- ఏఐఎస్ఎఫ్, పిడిఎస్యు, ఏఐవైఎఫ్ సంఘాల డిమాండ్

శ్రీకాకుళం, అక్టోబరు 1 (నిఘా న్యూస్): శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని,అనేక పోరాటాలు 32 మంది ప్రాణ త్యాగాలతో ఏర్పాటు అయిన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని మోదీ ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడం సరికాదని పిడిఎస్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.వినోద్, ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏం.యుగంధర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సి.హెచ్.రవి, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాసరావులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లాభార్జనగల విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరణ చేయాలన్న ఆలోచనను కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాది మందికి ఉపయోగపడుతున్న విశాఖ ఉక్కును ప్రైవేటేకరణ చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం అన్ని వర్గాల ప్రజలను ఏకతాటిపైకి తీసుకొస్తామని చెప్పారు. రాష్ట్ర విభజన హామీలను మోదీ ప్రభుత్వం విస్మరించిందని, వీటి పైన ప్రధాని మోడీని బిజెపి రాష్ట్ర నాయకులు ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీశారు. విశాఖ ఉక్కు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిద్ర నటిస్తుందని, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి కి రాష్ట్ర ప్రయోజనాల కన్నా వ్యక్తిగత ప్రయోజనాలు ఎక్కువయ్యాయని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు కూర్మా రావు, శ్యామ్, కాళీ ఏఐవైఎఫ్ నాయకులు వసంతరావు, నరేష్, కిరణ్ పిడిఎస్యు నాయకులు ఎస్.రవి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి శిల్పారామంలో దసరా ఉత్సవాలు

ఉప్పల్, అక్టోబర్ 1 (నిఘా న్యూస్): ఉప్పల్ మినీ శిల్పారామం లో ఈ నెల రెండో తేదీ బుధవారం నుండి నుండి బతుకమ్మ, దసరా ఉత్సవాలను నిర్వహించనున్నారు. ఈనెల 2వ తేదీ నుండి 13వ తేదీ వరకు చేనేత హస్తకళా ఉత్పత్తులతో పాటు ప్రతిరోజు శిల్పారామం ఆవరణలో బతుకమ్మ వేడుకలను నిర్వహిస్తారు. ప్రతి రోజు సాయంత్రం యంపీ థియేటర్ లో సందర్శకుల కోసం నవరాత్రి సందర్భంగా అమ్మవారి నృత్య ప్రదర్శనలతో కూడిన సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాట్లు చేశారు. డాక్టర్ రమాదేవి, కుమారి ప్రణవి, సాహితి అజ్జరపు, పద్మశ్రీ, చంద్రశేఖర్, వోలేటి రంగమని, అడపా భరణి, సుందరి రవిచంద్ర, జయంతి నారాయణ, ప్రతిభారాజ్ గౌడ్, పావని శ్రీలత, ఉమా మహేశ్వరి శిష్య బృందంచే కూచిపూడి భరతనాట్య ప్రదర్శనలు ఉంటాయి. సందర్శకులు అధిక సంఖ్యలో పాల్గొని బతుకమ్మ దసరా ఉత్సవాలను జయప్రదం చేయాలని శిల్పారామం స్పెషల్ ఆఫీసర్ జి.కిషన్ రావు కోరారు.

నేడు మంచి నీటి సరఫరాలో అంతరాయం

ఉప్పల్, అక్టోబర్ 1 (నిఘా న్యూస్): ఉప్పల్ జెన్ ప్యాక్ వద్ద మంచినీటి పైపు లేని లీకేజీ కారణంగా ఈ నెల 2 వ తేదీ బుధవారం పలు ప్రాంతాల్లో మంచినీటి సరఫరా జరగదని హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి డీజీఎం, ఎస్ డి -2 బి.రజినీకాంత్ రెడ్డి ఒక ప్రకటలో తెలిపారు. హబ్సిగూడ, సాయి చిత్ర కాలనీ, గ్రీన్ హిల్స్ కాలనీ, దేవి గార్డెన్, మహేశ్వరి నగర్, ఉప్పల్ పారిశ్రామిక వాడ ప్రాంతం, రామంతపూర్ తదితర ప్రాంతాల్లో మంచినీటి సరఫరా జరగదని వివరించారు. వినియోగదారులు తమతో సహకరించాలని విజ్ఞప్తి చేశారు. తిరిగి గురువారం యధావిధిగా మంచినీటి సరఫరా ఉంటుందని ఆయన తెలిపారు.

గర్భిణీలకు పాలు పండ్లు పంపిణీ

గోకవరం, అక్టోబర్ 1 (నిఘా న్యూస్): విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు చేపట్టిన సేవా కార్యక్రమాలలో భాగంగా గోకవరంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులు, గర్భిణీలకు పండ్లు, పాలు, రొట్టెలను మంగళవారం కంబాల శ్రీనివాసరావు సిబ్బంది పంపిణీ చేశారు. ప్రతి మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న రోగులకు, అక్కడికి చికిత్స కోసం వచ్చే ప్రజలు, గర్భిణీలకు రొట్టెలు, పాలు, పండ్లను కంబాల శ్రీనివాసరావు అందజేస్తున్నారు. ఈ మంగళవారం కూడా యధావిధిగా అందజేశారు. వారం వారం ఈ సేవా కార్యక్రమాలు జరుగుతూనే ఉంటాయని కంబాల శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ సూపర్డెంట్ డాక్టర్ వనజ, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, తామర్ల రాంబాబు, ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాధరావు శర్మ, మాజీ ఎంపీటీసీ సభ్యుడు పులపర్తి బుజ్జి, గౌరిశెట్టి వరలక్ష్మి, కొరమటి దుర్గ ప్రసాద్ తొరం అప్పన్న, కొప్పూరి హేమంత్ రెడ్డి పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత తోనే పదిలంగా ఆరోగ్యం

మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపిక రెడ్డి

మేడ్చల్, అక్టోబర్ 1 (నిఘా న్యూస్): స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా మేడ్చల్ మున్సిపాలిటీ14 వ వార్డులో గల మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ ఆవరణలో చైర్ పర్సన్ మర్రి దీపిక రెడ్డి, కౌన్సిలర్ ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా చైర్ పర్సన్ మున్సిపల్ సిబ్బందితో కలిసి మొక్కలు నాటడం జరిగినది. అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ స్వచ్ఛమైన, పరిశుభ్రమైన పరిసరాలను భవిష్యత్ తరాలకు అందించాలంటే ప్రతి పౌరుడు పరిసరాల పరిశుభ్రతలో పాలు పంచుకోవాలని అన్నారు. పచ్చదనాన్ని పెంపొందించి వాతావరణ సమతుల్యతను కాపాడాలని సూచించారు. రోడ్ల పై చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా డోర్ టు డోర్ చెత్త సేకరంచే మున్సిపల్ వాహానాలకు అంధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.నాగిరెడ్డి, కౌన్సిలర్ మర్రి శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ పట్టణ మాజీ ఉప సర్పంచ్ మర్రి నరసింహ రెడ్డి, మున్సిపల్ ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ జ్ఞానేశ్వర్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు పందల పాక విద్యార్థినులు

బిక్కవోలు, అక్టోబర్ 1 (నిఘా న్యూస్): అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం పందలపాక శ్రీ పడాల పెద పుల్లారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, మహిళా జూనియర్ కళాశాలకు చెందిన క్రీడాకారులు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అండర్ 19 బాలికల హ్యాండ్ బాల్ పోటీలకు ముగ్గురు విద్యార్థినిలు ఎంపికైనట్లు వ్యాయామదర్శకులు ద్వారంపూడి రాజారెడ్డి తెలిపారు సోమవారం కాకినాడ పి ఆర్ డిగ్రీ కళాశాలలో జరిగిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎస్ జి ఎఫ్ ఐ అండర్ 19 హ్యాండ్ బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన బి భవాని, జూనియర్ ఎంపీసీ కే శశి, ఎన్ లోహిత ప్రియ 10 వ ఎంపికయ్యారు. వీరు త్వరలో అనంతపురం జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ అండర్ 19 బాలికల హ్యాండ్ బాల్ పోటీలకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జట్టులో ఆడనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రిన్సిపాల్ చిర్ల శ్రీనివాసరెడ్డి తెలిపారు. వీరికి శిక్షణను ఇచ్చిన వ్యాయమదర్శకుడు రాజారెడ్డిని, ఎంపికైన క్రీడాకారులను పందలపాక గ్రామ సర్పంచ్ సుబ్బారావు పద్మావతి సూరిబాబు ఉప సర్పంచ్ పడాల వెంకటరామారెడ్డి ఎస్ఎంసి చైర్మన్ పంపన వీర సత్యనారాయణ ఉపాధ్యాయ ప్రతినిధి కర్రీ వీరా రెడ్డి అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కొనాల సత్తిరాజు జూనియర్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ నాగబాబు ఉపాధ్యాయులు ఎంపికైన విద్యార్థినులను అభినందించారు.

ఇసుక మాఫియా పట్ల కఠినంగా వ్యవహరించాలి

సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సిర్ల ప్రసాద్

శ్రీకాకుళం, అక్టోబరు 1 (నిఘా న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక విధానం అధికార పార్టీ నాయకులు కనుసన్నల్లోనే ఇసుక మాఫియాకి వరంలా మారిందని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సిర్ల.ప్రసాద్ ఆరోపించారు. మంగళవారం శ్రీకాకుళం జిల్లా కొత్తూరు మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పేదల ఇళ్ళు నిర్మాణానికి ఉచిత ఇసుక అందజేస్తామని చెప్పిన ప్రభుత్వం నేడు ఇసుక మాఫియాకి అండగా ఉంటుందని ఆయన అన్నారు. గత పాలకుల బాటలోనే నేటి పాలకులు వంశధార నదీతీరం లోని భూగర్భ జలాలు అడుగంటేలా ఇసుకను దోపిడీ చేస్తున్నారని, భవన నిర్మాణ కార్మికులు ఉపాధి లేక, ఇసుక అందుబాటులో లేక పనులు లేక ఉపాధి కోసం అల్లాడుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గత నెలలో కొత్తూరు మండలంలోని ఓరిస్సారాష్ట్రం రశీదులతో ఆంధ్రా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీలను, నేడు మన్యం జిల్లా భామిని మండలం నుండి తరలిపోతున్న అక్రమ ఇసుక లారీలను కూటమి నాయకులే అడ్డుకోవటం అనేది దొంగతనానికి ప్రోత్సాహం ఇచ్చిన వారే మళ్ళీ దొంగా దొంగా అని అరిచినట్టు ఉన్నదని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికార యంత్రాంగం జోరుగా సాగుతున్న ఇసుక అక్రమ రవాణా, ర్యాంప్ లను వాటి అనుమతులును రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సిర్ల ప్రసాద్ హెచ్చరించారు.

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పాలం పిలుస్తోంది రా..

ఉద్యాన అధికారిణి ఎస్.శైలజ

చంద్రగిరి, అక్టోబర్ 1 (నిఘా న్యూస్): పాకాల మండలం పంటపల్లి, సామిరెడ్డి పల్లి రైతు సేవాకేంద్రంలో వ్యవసాయ శాఖ ద్వారా పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా మైక్రో ఇరిగేషన్ అధికారి జి.సతీష్ పాల్గొన్నారు. ప్రతి వారంలో మంగళ, బుధవారం రోజులలో పొలం పిలుస్తోంది కార్యక్రమం వ్యవసాయశాఖ వారు ఇతర అనుబంధ శాఖలతో కలిపి నిర్వహిస్తారని, రైతులు ఈ అవకాశాన్ని తప్పకుండా వినియోగించుకుని వివిధ శాఖల ద్వారా రైతులకు లబ్ధి చేకూరే పథకాలను, పంట పొలాల్లో చేపట్టవలసిన సస్య రక్షణ పద్ధతులను,నూతన వ్యవసాయ పద్ధతులను తెలుసుకుని ఆచరించడం వలన రైతు అధిక దిగుబడులను సాధించవచ్చని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా 5ఎకరముల లోపు ఉన్న రైతులకు 90 శాతం5 నుండి 10ఎకరాల లోపు భూమి ఉన్న రైతులకు 70 శాతం, 10ఎకరాల పైన ఉన్న రైతుకు 50శాతం రాయితీ డ్రిప్ వేసుకోవడానికి ఇవ్వడం జరుతుందని తెలిపారు. రైతులు తమ పరిధిలోని రైతు సేవా కేంద్రాలను సంప్రదించాలని కోరారు. కావలివారిపల్లి,ఉప్పరపల్లి, పాకాలలో పంట నమోదు చేసుకున్న పొలాలను క్షేత్ర స్థాయిలో సిబ్బందితో కలిసి పరిశీలించామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారిణి, ఎస్.శైలజ, మండల వ్యవసాయ అధికారిణి పుష్పలత, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతు సేవా కేంద్రాల సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

ఈనెల 7న.. దివ్యాంగులకు ఉపకరణాలు అందజేత

ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

గోకవరం, అక్టోబర్ 1 (నిఘా న్యూస్): స్థానిక జ్యోతుల నెహ్రూ కాలనీలో గల జ్యోతుల మణిమ్మ కళ్యాణ మండపానికి విభిన్న ప్రతిభావంతులు (దివ్యాంగులు) ఉపయోగించుకునే ఉపకరణాలు చేరుకున్నాయి. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా టిడిపి విభిన్న ప్రతిభావంతులు అధ్యక్షులు మండపాక అప్పన్న దొర మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అలిమ్కో సంస్థ సహకారంతో ఆగస్టు మూడో తేదీన జగ్గంపేటలో నిర్వహించిన దివ్యాంగుల ఉపకరణాల గుర్తింపు శిబిరంలో గుర్తించిన బ్యాటరీ ట్రై సైకిళ్లు, ట్రై సైకిల్లు, వినికిడి యంత్రాలు, కృత్రిమ కాళ్లు వంటి దివ్యాంగుల ఉపకరణాలు జగ్గంపేట చేరుకున్నాయని అక్టోబర్ 7వ తేదీన జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ దివ్యాంగులకు ఈ ఉపకరణాలను అందించడం జరుగుతుందని తెలియజేశారు. జగ్గంపేట నియోజకవర్గంలో 550 మందికి విభిన్న ప్రతిభావంతులకు వివిధ ఉపకారణాలు అందించేందుకు ఎమ్మెల్యేగా గెలిచిన నెలరోజుల కాలవ్యవధిలోనే శిబిరం ఏర్పాటు చేసి వారికి కావాల్సిన ఉపకరణాలు అందిస్తున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, దివ్యాంగులు అందరూ రుణపడి ఉంటామని అప్పన్న దొర తెలియజేశారు. జగ్గంపేట పాత కొత్త ఎండిఓలు, వసంత కుమార్, చంద్రశేఖర్ జగ్గంపేట పంచాయతీ సెక్రెటరీ రాజన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి బతుకమ్మ సంబరాలు

ఉప్పల్, అక్టోబర్ 1 (నిఘా న్యూస్): భిన్న రకాల పూలను పేర్చి ఆ పైన గౌరమ్మను ఉంచి, తెలంగాణ రాష్ట్ర మహిళలంతా కలిసి ఆనందంగా చేసుకునే పండుగే బతుకమ్మ. బుధవారం నుంచి మహిళలు బతుకమ్మలను పేర్చి చెరువుల్లో నిమజ్జనం చేస్తుంటారు. అమావాస్య కావడంతో ఎంగిలి పూల బతుకమ్మను పేర్చనున్నారు. మరుసటి రోజు నుంచి అటుకుల, ముద్దపప్పు, నానే బియ్యం, అట్ల, అలిగిన బతుకమ్మ, వేపకాయల, వెన్నెముద్దల, చివరగా సద్దుల బతుకమ్మతో సంబరాలు ముగుస్తాయి. బతుకమ్మ సంబరాల కోసం మహిళలు ప్రత్యేకంగా డ్రెస్ కోడ్ లను ఎంచుకొని షాపింగ్ చేస్తున్నారు. బస్తీలు, కాలనీలో వారీగా మహిళలు బృందాలుగా ఏర్పడి బతుకమ్మ సంబరాలు జరుపుకునేందుకు పూర్తి ఏర్పాటు చేసుకున్నారు.

బొంతు కమలమ్మకు హరీష్ నివాళులు

హైదరాబాద్, అక్టోబర్ 1 (నిఘా న్యూస్): హైదరాబాద్ నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ మాతృమూర్తి బొంతు కమలమ్మ మృతి చెందడంతో చర్లపల్లి లోని వారి నివాసానికి వెళ్లి కమలమ్మ చిత్రపటానికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు బిఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

గోల్నాకలో ఉచిత వైద్య శిబిరం

నల్లకుంట, అక్టోబర్ 1 (నిఘా న్యూస్): ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా సేవా పక్వాడాలో భాగంగా గోల్నాక భాగ్యనగర్ బస్తీలో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. నల్లకుంట భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బర్మత్ పుర వుడ్ ల్యాండ్ ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్లకుంట డివిజన్ కార్పొరేటర్ వై.అమృత ముఖ్య అతిథిగా పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా పేదలకు వైద్య సేవలను అందించే దిశగా ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ శిబిరంలో వుడ్ ల్యాండ్స్ ఆసుపత్రి సీఈవో ఎల్. సురేష్ గౌడ్, వైద్య సిబ్బంది సాయి కృష్ణ, సుగుణ, సర్వర్, సునీతలు రోగులకు వైద్య సేవలు అందించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి వైద్య విభాగ్ పరిషత్ కార్యదర్శి డాక్టర్.వినోద్, డివిజన్ బిజెపి కన్వీనర్ కేబి నర్సింగ్ రావు, నాయకులు కేజె బాబు, ధర్మేందర్, నరేష్ లత సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చీరల పంపిణీ: డా.జ్యోతి

వలిగొండ, అక్టోబర్ 1 (నిఘా న్యూస్): వలిగొండ మండల పరిధిలోని వర్కట్ పల్లి గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ జ్యోతి వారి తండ్రి దాసరి నందం జ్ఞాపకార్థంగా మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సూపర్వైజర్లకు ఏఎన్ఎంలకు నర్సులకు ఆశా కార్యకర్తలకు ఆయమ్మలకి చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ వలిగొండ, వర్కట్ పల్లి, వేములకొండ, వెల్వర్తి, గ్రామాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వివిధ హోదాల్లో పనిచేస్తున్న వైద్య సిబ్బందికి గ్రామపంచాయతీ సిబ్బందికి మహిళలకు మా నాన్న స్వర్గీయ దాసరి నందం జ్ఞాపకార్థంగా ప్రతి సంవత్సరం నా వంతుగా చీరలు పంపిణీ చేస్తున్నానని అన్నారు.

వలిగొండ మండలం వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన అంబులెన్స్ ను తీసుకొచ్చారు. కానీ నడపడానికి డ్రైవరు లేక ఆ వాహనం భూమికి అంకితం అయిపోయింది. అంబులెన్స్ ఏర్పాటుచేసిన ఎమ్మెల్యే దానికి డ్రైవర్ ను నియమించకపోవడం పట్ల సర్వత్రా నిరసన వ్యక్తం అవుతుంది.

-వలిగొండ, అక్టోబర్ 1 (నిఘా న్యూస్):

సత్య ధర్మాలకు ఆశ్రయమైనవాడు శ్రీరాముడు మారెళ్ళలో ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు

కర్నూలు/తుగ్గలి, అక్టోబర్ 1 (నిఘా న్యూస్): సత్యము, ధర్మము ఎవరు పాటిస్తారో వారిని మానవులే కాదు పశుపక్ష్యాదులు, సమస్త జీవకోటి కూడా ఆశ్రయించి ఉంటాయని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తుగ్గలి మండలం, మారెళ్ళ గ్రామంలోని శ్రీవీరాంజనేయ స్వామి దేవస్థానం నందు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నాలుగు రోజుల ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసిన సందర్భంగా వారు ప్రారంభోపన్యాసం చేశారు. మొదటి రోజు ప్రముఖ ధార్మిక ప్రవచకులు డాక్టర్ తొగట సురేశ్ బాబు శ్రీమద్రామాయణంలోని ఆదర్శ జీవన విలువల గురించి వివరించారు. తదనంతరం స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుగుణావతమ్మ, సలహాదారులు యర్రం సుధాకర రెడ్డి, ధర్మ ప్రచార మండలి సభ్యులు ఎ.కోదండరాం, తలారి అంజి, మాజి ఎంపిటిసి ఈడిగ వెంకట రాముడు, భజన మండలి అధ్యక్షులు చాకలి పెద్దయ్య, నక్క శివశంకర్, మంకె.లింగన్న, వై.కౌలుట్ల, పి.రామాంజనేయులు, తలారి లక్ష్మీ నారాయణ, సుధాకర్, ఉపాధ్యాయులు రవీంద్రనాథ్ ఇ.దృవమూర్తి, యం.పెద్దయ్య, భజన మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రైతు హామీల సాధన దీక్షలో బిజెపి కార్పొరేటర్లు

హబ్సిగూడ, అక్టోబర్ 1 (నిఘా న్యూస్): తప్పుడు హామీలతో అన్నదాతలను మోసం చేసిన రాష్ట్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా బిజెపి ప్రజాప్రతినిధులు చేపట్టిన 24 గంటల రైతు హామీల సాధన దీక్షలో బిజెపి కార్పొరేటర్లు పాల్గొని మద్దతు ప్రకటించారు. బిజెపి ప్రజాప్రతినిధులకు హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ చేతన రామంతపూర్ కార్పొరేటర్ శ్రీవాణి జిహెచ్ఎంసి కార్పోరేటర్లతో కలిసి సంఘీభావం తెలుపుతూ దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కక్కిరేణి చేతన మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన హామీలన్నీ రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాలని కోరారు. తెలంగాణలో పూర్తిగా కాంగ్రెస్ ఫ్లాప్ షో అయిందని విమర్శించారు. కౌలు రైతులకు రూ. 15 వేలు భరోసా అన్నారని నెరవేర్చలేదని, రైతు బంధు పేరిట అన్ని బంధు పెట్టారన్నారు. గృహ నిర్మాణానికి రూ.5 లక్షలు అన్నారని కానీ అమలు చేయలేదన్నారు.ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ మహిళలకు ఎన్నికల్లో ఏడాదికి లక్ష రూపాయలు అన్నారని అవి ఎప్పుడిస్తారో కూడా తెలియడం లేదన్నారు. మొత్తం తెలంగాణ రాష్ట్రం అప్పుల పాలు అయ్యిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నగర బిజెపి కార్పొరేటర్లు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

బతుకమ్మతో సెల్ఫీ దిగి బహుమతులు పొందండి

పంజాగుట్ట, అక్టోబర్ 1 (నిఘా న్యూస్): ముందడుగు పౌండేషన్, సేవ్ ద గర్ల్ చైల్డ్ సంయుక్తంగా సద్దుల బతుకమ్మ ఉత్సవాల సంధర్భంగా మీ బతుకమ్మతో సెల్ఫీ కాంటెస్ట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. తెలంగాణ బతుకమ్మ పండుగ అంటేనే బాలికలు, యువతులు, మహిళలు ఎంతో అందంగా ముస్తాబై బతుకమ్మ ఆడుతూ సందడి చేస్తారు. అలాంటిది ముందడుగు పౌండేషన్, సేవ్ ద గర్ల్ చైల్డ్ ఆధ్వర్యంలో మీరు అందంగా ముస్తాబై మీరు అందంగా తీర్చిదిద్దిన, మీ బతుకమ్మతో సెల్ఫీ పంపండి. మీ బతుకమ్మతో మీరు పంపిన మీ సెల్ఫీలో మొదటి ఐదుగురిని ఎంపిక చేసి బహుమతులు అందజేస్తామని నిర్వాహకులు డా. గాధిరాజు స్రవంతి, డా. ఇందిరా ప్రియ దర్శిని, గీతానంద్, హేమ అన్నారు. అందమైన బతుకమ్మలతో విజేతలుగా నిలిచిన ఐదుగురు మహిళామణులకు ప్రముఖ సంగీత దర్శకులు ఆర్పీ పట్నాయక్, చంచల్‌గూడ జైలు ఎస్పీ శివకుమార్ చేతుల మీదుగా బహుమతులు అందిస్తామని తెలిపారు. మీరు మీ బతుకమ్మతో తీసుకున్న సెల్ఫీ ఫోటో 949114616 నంబర్‌కు వాట్సప్ చేయాలని వారు కోరారు.

కంపెనీ కాలుష్యం పై కలెక్టర్ కు ఫిర్యాదు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేసిన రంగాయపల్లి ప్రజలు

మనోహరాబాద్, అక్టోబర్ 1 (నిఘా న్యూస్): ఎమ్మెస్ అగర్వాల్ కంపెనీ నుండి వచ్చే శబ్ద కాలుష్యం వాయు కాలుష్యం నీటి కాలుష్యంతో గత కొన్ని సంవత్సరాల నుండి మా బ్రతుకులు సతమతం అవుతున్నాయని గతంలో పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన నిమ్మకు నీరే తిన్నట్టుగా వ్యవహరించడం జరిగిందని సోమవారం కంపెనీ ముందర ముందర గ్రామ ప్రజలు భారీ ఎత్తున ఆందోళన చేపట్టిన విషయం విధితమే. మా ప్రాణాలకు ముప్పుగా ఉన్న ఈ కంపెనీని ప్రభుత్వం అధికారులు కల్పించుకొని ఒక కొలిక్కి తీసుకురావాలని మనోహరాబాద్ మండలంలోని రంగాయిపల్లె గ్రామ ప్రజలు అందరూ మెదక్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కు వినతి పత్రాన్ని గ్రామ ప్రజలందరూ అందజేసినారు. ముఖ్యంగా ఇంతకు ముందున్న 30 టన్నుల పేర్ని బట్టి కాకుండా అదనంగా నూతన పెర్ని 200 టన్నుల పర్ని సామర్థ్యం గల బట్టిని నిర్మిస్తుండగా ఇది నిలిపివేయాలని కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశామని గ్రామ ప్రజలు తెలిపారు.

వాలంటీర్లు లేకుండానే పింఛన్ల పంపిణీ

దీపావళి తరువాత గ్రామాల్లో సిసి రోడ్లు నిర్మాణం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి

బిక్కవోలు, అక్టోబర్ 1 (నిఘా న్యూస్): తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలబద్రపురం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి హాజరై పెన్షన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం చివరి దశలో అవ్వ తాతలకు 3 వేలు రూపాయలు పింఛన్ పెంచి ఇవ్వడం జరిగిందని కానీ, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కాగానే 4వేల రూపాయలకు పింఛను పెంచి, ప్రతి ఒక్కరికి వాలంటరీ సహాయం లేకుండానే సచివాలయం సిబ్బందితో కూటమి నాయకుల సహాయంతో నాలుగో నెల పంపిణీ గావించడం జరిగిందని చిత్తశుద్ధి ఉంటే ఏ పనైనా సాధించవచ్చని అన్నారు. కానీ జగన్ మోహన్ రెడ్డి వాలంటరీ లేకపోతే పరిపాలనే స్తంభించిపోతుంది అనే విధంగా మాట్లాడారని కానీ ఇప్పుడు వాలంటరీ వ్యవస్థ లేకుండానే పింఛన్ పంపిణీ సుమారు 95 శాతం పూర్తి చేయడం జరిగిందని బిక్కవోలు మండలంలోని నాలుగు కోట్ల రూపాయల నగదు పంపిణీ గావించడం జరిగిందని ఆయన అన్నారు. చిత్తశుద్ధితో చంద్రబాబు నాయుడు పరిపాలన అభివృద్ధి పదం వైపు నడుస్తుందని దీపావళి అనంతరం గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిక్కవోలు ఎంపీడీవో ఝాన్సీ బల బద్రపురం ఎన్డీఏ నాయకులు బలబద్రపురం లారీ అసోసియేషన్ అధ్యక్షులు ఎంపీటీసీ సుబ్బారెడ్డి, ఎంపీటీసీ చిన్నం వీర రాఘవులు, ఎన్డీఏ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శ్రీకాకుళంలో దీక్షలు

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేస్తే సహించేది లేదు

శ్రీకాకుళం, అక్టోబరు 1 (నిఘా న్యూస్): ఆంధ్రుల ఆత్మబలి దానాలతో సాధించిన విశాఖ స్టీల్ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే చర్యలు చేపట్టాలని లేకపోతే ఐక్య ఉద్యమాలు ఉధృతం చేస్తామని అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు హెచ్చరించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ ఆపాలని, సెయిల్ లో విలీనం చేసి స్టీల్ ప్లాంట్ ను పరిరక్షించాలని కోరుతూ స్టీల్ ప్లాంట్ పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా పిలుపులో భాగంగా అఖిలపక్ష కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో శ్రీకాకుళంలో ఏడు రోడ్లు జంక్షన్ వద్ద రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. ప్రజానాట్యమండలి కళాకారులు చింతాడ.రామచంద్రరావు, ఎస్.శ్రీనివాస్ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం పాటలు పాడుతూ పోరాటానికి మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా పలు సంఘాలు నాయకులు మాట్లాడుతూ బిజెపీ మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ పరిస్థితి మరింత ఆందోళనకరంగా తయారయిందని, రోజు రోజుకీ పరిస్థితి దిగజారిందని అన్నారు. మూడు బ్లాస్ట్ ఫర్నేస్ లలో 2బ్లాస్ట్ ఫర్నేస్ మూతపడగా విశాఖ స్టీల్ ఉత్పత్తి సామర్థ్యం సాలీనా 73 లక్షల టన్నులు ఉండగా గత సంవత్సరం 45 లక్షల టన్నులు మాత్రమే ఉత్పత్తి చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. విశాఖ స్టీల్ దేశంలోనే నాణ్యమైన డిమాండ్ ఉన్న స్టీల్ అని, కావాలనే ఉత్పత్తి తగ్గించి కేంద్ర బీజేపీ విశాఖ స్టీల్ ను నష్టాల్లోకి నెట్టి ప్రైవేట్ కు అప్పగించాలని కుట్ర చేస్తున్నదని ఆరోపించారు. దేశంలో అన్ని స్టీల్ ప్లాంట్లకు సొంత గనులున్నా ఒక్క విశాఖ స్టీల్ ప్లాంట్ కు మాత్రమే సొంత గనుల్లేవని అన్నారు. విశాఖ ఉక్కు పరిరక్షణకు జరుగుతున్న పోరాటంలో కవులు, రచయితలు, ప్రజాస్వామిక వాదులు, ప్రజలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. నిరాహారదీక్షలను ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.మోహనరావు ప్రారంభించారు. ఈ దీక్షలలో సిఐటియు జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు సి.హెచ్.అమ్మన్నాయుడు, పి.తేజేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు కె.నాగమణి, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి అనపాన. షణ్ముఖరావు, చిక్కాల. గోవిందరావు, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఉప్పాడ సూర్యనారాయణ, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు చుక్క రాము, పంచిరెడ్డి అప్పారావు, ముడిదాన భాస్కర రావు, వైఎస్ఆర్ టియు జిల్లా ఉపాధ్యక్షులు రౌతు. శంకరరావు, ఎస్.వెంకటరావు, సాహితీ స్రవంతి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసు, స్టీల్ ప్లాంట్ యూనియన్ నాయకులు కూన. వెంకటరావు, సిఐటియు జిల్లా నాయకులు బి.కృష్ణమూర్తి, అల్లు.మహాలక్ష్మి, ఎన్.వి.రమణ, ఎమ్.ఆదినారాయణ మూర్తి,ఆర్.ప్రకాశరావు, పి.గోపి, నాగార్జున అగ్రికెమ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.సత్యన్నారాయణ, యన్.నాగేశ్వరరావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్బలరాం, మెడికల్ రిప్స్ యూనియన్ నాయకులు బి.వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

పండగకు ఊరెళ్తున్నారా జర భద్రం

జిల్లా ఎస్పీ చెన్నూరు రూపేశ్

సంగారెడ్డి, ఆగస్టు 1 (నిఘా న్యూస్): దసరా పండుగ పురస్కరించుకొని స్కూల్స్, కళాశాలలకు సెలవులు రావడంతో చాలా వరకు తమ సొంత గ్రామాలకు కాని, ఇతరప్రాంతాలకు గాని ప్రయాణాలు చేస్తూంటారని,ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారని, ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రుపేష్ తెలిపారు.ఎవరు తమ గ్రామాలకు వెళ్లిన ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. దసరా పండుగ వేల దొంగతనాల నియంత్రణకు జిల్లా ప్రజలకు ఎస్పీ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. తమ ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమమని తెలిపారు. ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించమని తెలుపాలని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనాలు, కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి, రోడ్లపై నిలుపరాదన్నారు. ఊళ్ళకు వెళ్లే వారు ఇంటి లోపల, ఇంటి బయట ఒక లైటు వేసి ఉంచాలన్నారు. విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు తెలుపకూడదని సూచించారు. ఆరుబయట వాహనాలకు హ్యాండిల్ లాక్‌తో పాటు వీల్ లాక్ వేయాలన్నారు. ఇంటికి సెంట్రల్ లాకింగ్ సిస్టం, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం మంచిదని తెలిపారు. సిసి కెమెరాలను ఇంటర్నెట్ కు అనుసంధానం చేసి మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా ప్రత్యక్షంగా చూసుకునే వీలుంటుందని అందరు ఆ ప్రయత్నం చేయాలని పేర్కొన్నారు. ఇండ్లలో నుండి బయటకు వచ్చే ముందు గ్యాస్ లివర్ తప్పని సరిగా ఆఫ్ చేయడం, షార్ట్ సర్కుట్ కాకుండా జాగ్రతలు పాటించాలన్నారు. ప్రజలు తమ ప్రాంతంలో గస్తీ ఏర్పాటుకు సహకరించాలన్నారు. తమ ప్రాంతం పరిధిలోని పోలీస్ స్టేషన్ అధికారి ఫోన్ నెంబర్ ఇతర అధికారుల నెంబర్ లు ప్రజలు తమ సెల్ ఫోన్ లలో ఉంచుకోవాలని తెలిపారు. అనుమానాస్పదంగా తమ వీధుల్లో తిరిగే కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ కు గాని సంబంధిత పోలీస్ అధికారులకు గాని సమాచారం ఇవ్వాలన్నారు. ప్రయాణాలలో రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ, జాగ్రతగా వాహనాలను నడుపుతూ క్షేమంగా గమ్య స్థానాలకు చేరుకొని, సంతోషకర వాతావరణంలో పండుగలను జరుపుకోవాలని తెలిపారు.

విద్యార్థి దశలోనే.. శాస్త్రీయ భావాన్ని నేర్పించాలి

- ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి
- మండల విద్యాశాఖ
- అధికారులు చిన్నవాడు,అర్జునుడు

శ్రీకాకుళం, అక్టోబరు 1 (నిఘా న్యూస్): విద్యార్థులలో ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించేందుకు చెకుముకి వంటి ప్రతిభా పరీక్షలు దోహదం చేస్తాయని మండల విద్యా శాఖాధికారులు జలుమూరు చిన్నవాడు,డి.అర్జునుడు అన్నారు.మండల కేంద్రమైన సంతబొమ్మాళి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక యువత జిల్లా కన్వీనర్ బాడాన రాజు, ప్రధానోపాధ్యాయులు బరాటం కామరాజు ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి ప్రతిభా పరీక్షలు జరిగాయి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులలో ఆశాస్త్రీయ భావనలు రూపుమాపి శాస్త్రీయ దృక్పథం పెంపొందించేందుకు జన విజ్ఞాన వేదిక చేస్తున్న కృషిని ప్రశంసించారు. కార్యక్రమంనకు అధ్యక్షత వహించిన స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బరాటం కామరాజు మాట్లాడుతూ విద్యార్థులు చెకుముకి పోటీల ద్వారా శాస్త్రీయ పరిజ్ఞానంను పెంపొందించుకొని బావి జీవితంలో మంచి శాస్త్రవేత్తలుగా ఎదగాలని కోరారు. జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు కుప్పిలి కామేశ్వర రావు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి విషయాన్ని గుడ్డిగా నమ్మకుండా ఎందుకు, ఏమిటి, ఎలా ప్రశ్నించడం అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. జన విజ్ఞాన వేదిక యువత జిల్లా కన్వీనర్ బాడాన రాజు మాట్లాడుతూ మూఢ నమ్మకాలు లేని శాస్త్రీయ సమాజాన్ని నిర్మించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. సీపీఎస్ ఉద్యోగుల సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు రెడ్డి సూరిబాబు మాట్లాడుతూ చెకుముకి వంటి ప్రతిభా పరీక్షల ద్వారా విద్యార్థులలో పోటీ పరీక్షల పట్ల అవగాహన పెరుగుతుందని అన్నారు. జన విజ్ఞాన వేదిక మండల కన్వీనర్లు ఎమ్. అసిరినాయుడు, జోగారావు, వెంకటరెడ్డి మాట్లాడుతూ శాస్త్రీయ దృక్పథం, శాస్త్రీయ వైఖరి వంటివి పెంపొందించేందుకు చెకుముకి దోహదం చేస్తుందని అన్నారు. యూటీఎఫ్ నాయకులు డి.గణపతి రావు, పాల్గుణ రావు మాట్లాడుతూ విద్యార్థులు మూఢ నమ్మకాలకు దూరంగా ఉండాలని అన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు స్వర్ణీయ రెడ్డి సోమన్న పేరిట వారి కుమారుడు సీపీఎస్ ఉద్యోగుల సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు రెడ్డి సూరిబాబు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు జె.చిన్నవాడు, డి.అర్జునుడు, జన విజ్ఞాన వేదిక నాయకులు కుప్పిలి కామేశ్వర రావు, బాడాన రాజు,ఎమ్. అసిరినాయుడు, వెంకట రెడ్డి, కె.జోగారావు, ఉపాధ్యాయులు భాస్కర రావు, దాలప్పన్న, మార్కండయులు, మోహన్ వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు కె.పాపారావు, డిగణపతి రావు, ఎస్.రాంబాబు పాల్గొన్నారు.

చేవెళ్ల ఎంపీని కలిసిన తుక్కుగూడ చైర్మన్

పహాడీషరీఫ్, అక్టోబర్ 1 (నిఘా న్యూస్): తుక్కుగూడ మునిసిపల్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన బరిగెల హేమలత గౌడ్ చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డిని కలిసి పుష్ప గుచ్చం అందజేసి శాలువా తో సత్కరించారు. తుక్కుగూడ మున్సిపాలిటీ మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపించే విధంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు.

వేములకొండలో ఆశా డే వేడుకలు

వలిగొండ, అక్టోబర్ 1 (నిఘా న్యూస్): వలిగొండ మండలం వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జిల్లా ఇమ్యునైజేష న్ అధికారి డాక్టర్ రామక్రిష్ణ సందర్శించారు. ఆశా డే కార్యక్రమం ను ఉద్దేశించి మాట్లాడుతూ శిశువులందరికీ షెడ్యూల్ ప్రకారం టీకాలు వేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రసిద్ధ్, ఆరోగ్య సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

గాయత్రి స్కూల్లో బతుకమ్మ సంబరాలు



వలిగొండ, అక్టోబర్ 1 (నిఘా న్యూస్): వలిగొండ పట్టణంలోని గాయత్రి హైస్కూల్ నందు బతుకమ్మ సంబరాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గాయకురాలు యాట సంధ్య పాల్గొని మాట్లాడుతూ బతుకమ్మ పేరు కూడా బృహదమ్మ నుంచి వచ్చినదే. బతుకమ్మ సందర్భంగా గౌరమ్మను పసుపు రంగు పూలతో పేర్చి తొమ్మిది రోజుల పాటు ఆట పాటలాడి పూలను నీటిలో వదులుతారు. శివుడు లేని పార్వతి గురించి పాటలగా పాడుతూ బతుకమ్మను జరుపుకుంటురు తెలంగాణ వాసులు. బతుకమ్మ పండుగ ప్రకృతిని అరాధించే పెద్ద పండుగ. ఇలాంటి పండుగ ప్రపంచంలో ఒక తెలంగాణలో జరుగుతాయి. అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనురాధ, పడమటి మురళీధర్ రెడ్డి, భీముడి ఆదిరెడ్డి, కొంతం బిక్షపతి, పాలకూర్ల వెంకటేష్, భీమిడి కవిత, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

చిలుకానగర్ అక్టోబర్ 1(నిఘా న్యూస్): చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత చిల్కానగర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి బతుకమ్మ సంబరాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బతుకమ్మ పండుగను కేసీఆర్ రాష్ట్ర పండుగగా చేయడం మరి తెలంగాణ ప్రజలు బతుకమ్మ పండుగను ఎంతో ఉత్సాహాలతో చేసుకుంటున్నారని తెలిపారు. ఈ ప్రభుత్వం కూడా బతుకమ్మకు పండుగకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు అంజిరెడ్డి, బిఆర్ఎస్ మహిళా నాయకురాలు సైనాజ్ బేగం అనసూయ సత్యవతి ,ఉమా శారద తదితరులు పాల్గొన్నారు.

చెరువులను పర్యవేక్షించిన అధికారులు

ఉప్పల్, అక్టోబర్ 1 (నిఘా న్యూస్): ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కుమార్ పాటిల్ ఆదేశాల మేరకు ఉప్పల్, కాప్రా మున్సిపల్ అధికారులు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు సంయుక్తంగా ఉప్పల్ నల్లచెరువు, హెచ్ఎంటి నగర్ చెరువులను పర్యవేక్షించారు. ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు కాప్రా మున్సిపల్ కమిషనర్ జగన్ ,ఈ.ఈ.నాగేందర్, జలమండలి జిఎం సంతోష్ కుమార్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఏఈ శరత్ చంద్ర, నాచారం ఐలా కమిషనర్ ఏ ప్రభాకర్ లు పర్యవేక్షించి చెరువుల పరిస్థితిని పర్యవేక్షించారు. ఆయా చెరువులోకి పారిశ్రామిక వాడల నుంచి రసాయనక పదార్థాలు ఏ విధంగా వస్తున్నాయో, వాటిని నిర్మూలించేందుకు చర్యలు చేపట్టేందుకు కార్యక్రమాలు రూపొందించినట్లు తెలిపారు. చెరువుల పరిస్థితిపై త్వరలో ఉన్నతాధికారులకు నివేదిక ఇవ్వనున్నట్లు వారు తెలిపారు.

వీధి కుక్కల దాడిలో గొర్రెలు మృతి

సింగరేణి, అక్టోబర్ 1 (నిఘా న్యూస్): కారేపల్లి గ్రామంలోని యాదవ బజార్లో గొర్రెలే జీవనాధారంగా బ్రతుకుతున్న జంగా మధు కుటుంబానికి చెందిన సుమారు 15 నుంచి 20 గొర్రెలు రాత్రి వీధి కుక్కలు స్వైర విహారం చేయడం వల్ల కుక్కల దాడిలో మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న స్థానిక టిఆర్ఎస్ జిల్లా మైనార్టీ నాయకుడు షేక్ గౌసుద్దీన్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి వీధి కుక్కల దాడిలో మరణించిన గొర్రెలకు నష్టపరిహారం కింద బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు కలిలుల్ల ఖాన్, తుపాకుల దరుగులు,జంగం నాగేశ్వరావు ,పొలిక కోటయ్య, రమేష్, సాయి, మధు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్యలో బతుకమ్మ వేడుకలు

బాలాపూర్, అక్టోబర్ 1 (నిఘా న్యూస్): మీర్పేట్ మున్సిపల్ పరిధిలోని గాయత్రి నగర్ శ్రీ చైతన్య స్కూల్లో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీలు తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయ దుస్తులు ధరించి రంగురంగుల పూలతో బతుకమ్మను అలంకరించారు. విద్యార్థినీల ఆటపాటలు ఉపాధ్యాయులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వివిధ పాఠశాలల్లో విద్యార్థుల బతుకమ్మ సంబరాలు

పెబ్బేరు, అక్టోబర్ 1 (నిఘా న్యూస్): పిత్రు అమావాస్య పెద్దరమాసం నుండి మొదలయ్యే బతుకమ్మ ఉత్సవాలను పెబ్బేరు మండలంలోని ఆయా గ్రామాల పాటశాలలో బాలబాలికలు వివిధ రకాల పూలను తీసుకువచ్చి పాఠశాలలో బతుకమ్మలను పేర్చి అట్టహాసంగా బతుకమ్మ సంబరం జరుపుకున్నారు. రంగాపురం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీలు బతుకమ్మ పాటలకు అనుగుణంగా నృత్యం చేశారు. పెబ్బేరు పట్టణంలో మాస్టర్ మైండ్స్ పాఠశాల నందు ఉపాధ్యాయులు బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా జరిపారు. బుధవారం నుండి పాఠశాలలు, కళాశాలకు దసరా సెలవుల సందర్భంగా చివరి పనిదినం కావడంతో విద్యాసంస్థలో అందరూ కలిసి జరుపుకున్న సందర్భంగా, బతుకమ్మ పాటలు, విద్యార్థుల కేరింతలతో పాఠశాలలో బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ రైతు ధర్నాలో రైతులే లేరు

కాంగ్రెస్ ప్రభుత్వం మీద రైతులకు విశ్వాసం ఉంది

పెబ్బేరు, అక్టోబర్ 1 (నిఘా న్యూస్): పెబ్బేరులో బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన రైతు ధర్నా కాస్త కార్యకర్తల ధర్నాలుగా మారిపోయాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గౌని యుగెందర్ రెడ్డి ఎద్దేవా చేశారు. అందుకే బీఆర్ఎస్ చేపట్టిన ధర్నాల్లో రైతులు ఎవరు పాల్గొన లేదన్నారు. అసలు ప్రతిపక్ష పార్టీ ఉనికి కోసమే ధర్నా చేపట్టిందంటూ బీఆర్ఎస్ పార్టీ నాయకులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక పెబ్బేరు పట్టణంలో చేసిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు చేపట్టిన ధర్నాకు ప్రజల నుంచి స్పందనే లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మీద రైతులు విశ్వాసం ఉంచారని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులకు ఒకేసారి రూ.2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత తమ కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ట్రాప్‌లో ఎవరు పడ వద్దంటూ ఈ సందర్భంగా రైతులకు కాంగ్రెస్ నాయకులు యుగంధర్ రెడ్డి సూచించారు. అయినా బీఆర్ఎస్‌ను నమ్మే పరిస్థితుల్లో రైతులు లేరన్నారు.

విజయదశమి వేడుకల ఆహ్వాన పత్రిక విడుదల

ప్రొద్దుటూరు, అక్టోబర్ 1 (నిఘా న్యూస్): మెయిన్ బజార్ లో వున్న శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరిదేవి ఆలయంలో 134వ దసరా ఉత్సవాలను ఆర్యవైశ్య సభ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నట్లు ఆర్యవైశ్య సభ అధ్యక్షుడు బుశెట్టి రామ్మోహనరావు తెలిపారు. మంగళవారం ఆలయంలో ఉత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సభ ఉపాధ్యక్షుడు జొన్నలగడ్డ రవీంద్రబాబు. కార్యదర్శి మురికి నాగేశ్వరరావు, సుబ్రహ్మణ్యం, శంకర్, పోలేపల్లి రాజబాబు, ఓబులేసు, వెంకటేశ్వర్లు. రవీంద్ర, సుబ్బారావు, సాయికుమార్, బాలరాజు, పిచ్చయ్య, నవీన్ కుమార్, జొన్నలగడ్డ రామచంద్ర ప్రకాష్, కెవి.చలపతి తదితరులు పాల్గొన్నారు.

దొంగతనాన్ని అడ్డుకున్నందుకు.. చెరువులో విషం కలిపిన వైనం

పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు

కోరుకొండ అక్టోబర్ 1 (నిఘా న్యూస్): ఎస్సీ ఫిషర్ మాన్ సొసైటీ చెరువులో దొంగతనం పట్ల సర్వత్ర నిరసన వ్యక్తం అవుతుంది. ఈ వ్యవహారంలో పోలీస్ కేసు నమోదు అవ్వడంతో చెరువులో విషం కలిపిన నాయకులు, బాధితులైన ఎస్సీ సొసైటీ సభ్యులకే తిరిగి నోటీసులు పంపుతూ వేధిస్తున్న అధికారులు అని బర్రె ఆనంద్ కుమార్ అన్నారు. ఎస్సీలకు ఉమ్మడి ఆస్తి, సొసైటీ చెరువులను, వారి నుంచి లేకుండా చేయాలని కుట్ర జరుగుతుందని అన్నారు. అలాగే నిందితులను అరెస్టు చేయకుండా, దళితులపై దాడులను ప్రోత్సహిస్తున్న అధికారులపై, హైకోర్టుకు వెళ్ళబోతున్నామన్న బర్రే ఆనంద్ కుమార్ తెలిపారు. జిల్లాలో అన్ని సొసైటీలను కలుపుకొని పోరాడుతామన్న "స్వతంత్ర జనతా పార్టీ (రిపబ్లిక్)" చీఫ్ బర్రే ఆనంద్ కుమార్. ఎస్సీల ఆర్థిక పురోభివృద్ధి కోసం, ఏర్పాటుచేసిన రాజ్యాంగబద్ధమైన హక్కులను కాలరాయడంలో, ప్రభుత్వాలు మారుతున్నా, కుట్రలు మారడం లేదని "స్వతంత్ర జనతా పార్టీ (రిపబ్లిక్)" చీఫ్ బర్రే ఆనంద్ కుమార్ మంగళవారం స్థానిక రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా బర్రే ఆనంద్ కుమార్ మాట్లాడుతూ, "సామాజికంగా, ఆర్థికంగా తీవ్ర వెనుకబాటుతనానికి గురికాబడిన ఎస్సీలకు ఆర్థిక పురోభివృద్ధి కొరకు సుమారు 50 ఏళ్ల క్రితం, దివంగత మంత్రివర్యులు బత్తిన సుబ్బారావు , అప్పటి తూర్పుగోదావరి జిల్లాలో అనేక గ్రామాలలో, ఆయనే స్వయంగా ఫిషర్ మాన్ సొసైటీలను రిజిస్టర్ చేయించి, వారికి ఆయా గ్రామాలలో ఉన్న చెరువులను అప్పగించారు. నిబంధనలకు అనుగుణంగా ప్రభుత్వానికి లీజులు చెల్లిస్తూ ఈ చెరువులనే, ఎస్సీలకు ఉమ్మడి ఆస్తిగా భావించి జీవనం సాగిస్తున్నారు అని అన్నారు. ఈ చెరువులు, ఎస్సీలకు లేకుండా చేయాలన్న కుట్రతో కోరుకొండ మండలం, నిడిగట్ల గ్రామానికి చెందిన, ఆధిపత్య కులానికి సంబంధించిన జనసేన నాయకులు, ఎస్సీలకు చెందిన చెరువులలో వందల సంఖ్యలో చేపలను, గత కొంతకాలంగా దొంగతనం చేయిస్తున్నారు. అయితే వారం రోజుల క్రితం ఎస్సీ ఫిషర్మెంట్ సొసైటీ సభ్యులు పహారా కాసి, రెడ్ హ్యాండెడ్ గా దొంగలను పట్టుకోవడంతో, అక్కడికి వచ్చిన జనసేన పార్టీ నాయకులు, పోలీసులకు వారిని అప్పగించ నివ్వకుండా, బలవంతంగా విడిపించుకు పోవడంతోపాటు, ఇష్టానుసారంగా కులపరమైన దూషణలతో, చంపుతామంటూ బెదిరించారు. ఈ విషయంపై కోరుకొండ పోలీస్ స్టేషన్ లోనూ, జిల్లా ఎస్పీ కార్యాలయంలోను ఆధారాలతో సహా ఫిర్యాదు చేయగా విచారణ జరిపి, కేసు నమోదు చేసారు. బాధితులకు అండగా స్వతంత్ర జనతా పార్టీ (రిపబ్లిక్) ఆధ్వర్యంలో పోరాటానికి సిద్ధంగా ఉన్నామని బర్రే ఆనంద్ అన్నారు. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలో అన్ని సొసైటీలను ఏకం చేసి, భారీ స్థాయి ఉద్యమానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, దీని పర్యవసానాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు.

బోటి తండా గుంపెల్ల గూడెంలో సిపిఎం మహా సభలు

ప్రజలను చైతన్య పరచడమే కమ్యూనిస్టుల కర్తవ్యం

కారేపల్లి, అక్టోబర్ 1 (నిఘా న్యూస్): కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే కమ్యూనిస్టులు కర్తవ్యం అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు సింగరేణి మండల కార్యదర్శి కె నరేంద్ర పిలుపునిచ్చారు. బోటి తండా, గుంపెల్ల గూడెం సిపిఎం గ్రామ శాఖ మహాసభలు బానోతు మంగీలాల్ అధ్యక్షతన జరుగుగా పార్టీ జెండాను బాధావత్ చుక్కున ఆవిష్కరించారు. సిపిఎం పార్టీ మూడు సంవత్సరాలకు ఒకసారి గ్రామస్థాయి నుంచి ఆల్ ఇండియా కేంద్ర స్థాయి వరకు ప్రజాస్వామ్య యుతంగా మహాసభలు జరిపి నాయకత్వాన్ని ఎన్నుకొంటుందని ఇది ఇతర పార్టీల్లో మాదిరిగా సీల్డ్ కవర్ నియామకాలు కావని ప్రజలు, ప్రతినిధులు గ్రామ శాఖ కార్యదర్శులు ను ఎన్నుకుంటారని ఆపై మహాసభలకు ప్రతినిధులను కూడా ఎంపిక చేసి విధానాలను నిర్ణయిస్తారని అది కమ్యూనిస్టులకు మాత్రమే సాధ్యమని అటువంటి సిపిఎం పార్టీ కేంద్రం అవలంబిస్తున్న మతోన్మాద విధానాలను వ్యతిరేకిస్తూ ప్రజలను చైతన్య పరుస్తుందని కార్మిక కర్షక మైత్రితో ఈ దేశంలో అధికారాన్ని సాధించుటకు ప్రయత్నిస్తుందని అంతటి చైతన్యవంతమైన సిద్ధాంతం మార్క్సిజం లేని నిజం సిద్ధాంతమే ప్రాతిపదికగా ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతుందని సోషలిస్టు సమాజ స్థాపన కోసం పనిచేస్తుందని ఆ సిద్ధాంతం ప్రపంచంలోని ప్రతి సమస్యకు పరిష్కార దారి చూపిస్తుందని కే.నరేంద్ర తెలిపారు. ఈ గ్రామ శాఖ మహాసభల్లో గుంపెల్ల గూడెం శాఖ కార్యదర్శిగా ఎర్రబెల్లి సతీష్, బోటి తండ శాఖ కార్యదర్శిగా బానోతు కిషన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మహాసభల్లో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు వజ్జా రామారావు మండల కమిటీ సభ్యులు యనమనగండ్ల రవి గిరిజన సంఘం మండల అధ్యక్షులు అజ్మీర శోభన్ సీనియర్ నాయకులు తుమ్మోజు రామ్మూర్తి,ఎర్రబెల్లి లక్ష్మయ్య మన్నెం బ్రహ్మయ్య భూక్య నరేష్, బానోతు రాజ్ కుమార్, రమణ, సంగు నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డి పోటీలకు ఎంపికైన విద్యార్థినిలు

పెదపూడి, అక్టోబర్ 1 (నిఘా న్యూస్): కాకినాడ జిల్లా అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలం గొల్లల మామిడాడ బాలిక ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినిలు రాష్ట్రస్థాయి కబడీ పోటీలకు ఎంపిక అయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తి వెంకటరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల 30 వ తారీకు నుండి ఒకటవ తారీఖు వరకు డి ఎస్ ఎ గ్రౌండ్స్ నందు జరిగిన స్కూల్ గేమ్స్ సెలక్షన్లలో గొల్లల మామిడాడ మాలిక్ ఉన్నత పాఠశాలకు చెందిన కె.సత్యవేణి 8 వ తరగతి, జి. సంధ్య 8వ తరగతి,బి.ప్రవల్లిక 8వ తరగతి,కె. చైత్ర 9 వ తరగతి, ఈ ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయి జట్టుకి ఎంపికైన సందర్భంగా వారికి అభినందనలు తెలిపారు. అంతే కాకుండా పాఠశాలకు కబాడీ కోర్టు లేకపోయినా వ్యాయామ ఉపాధ్యాయురాలు తులసి ప్రత్యేక శ్రద్ధతో యోగా మ్యాట్లు వేయించి కబడీ ట్రైనింగ్ ఇవ్వడం జరిగిందని పిల్లలు దీక్షతో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో ఆడేందుకు అర్హత సంపాదించడం ఎంతో ఆనందించవలసిన విషయమని ఆయన అన్నారు. అనంతరం తులసి మాట్లాడుతూ విద్యార్థులు కఠోర దీక్షతో రాష్ట్రస్థాయి జట్టులో స్థానం సాధించారని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. సీనియర్ బాలికల కబడ్డీ పోటీలు ఈనెల 6 తేదీ నుండి. 8 తేదీ తేదీ వరకు శ్రీకాకుళం జిల్లాలో జరుగుతాయని ఆమె అన్నారు. విద్యార్థినులను పాఠశాల ఎస్ఎంసి చైర్పర్సన్ వల్లు శిరీష, వైస్ చైర్మన్ దడాల దుర్గ,గ్రామ సర్పంచ్ లంక మున్ని, ఉప సర్పంచ్ మేడపాటి తాతారెడ్డి, మండల చైర్పర్సన్ కేతాతులసి శ్రీనివాస్, ఎన్డీఏ కూటమి నాయకులు తమలంపూడి శివరామారెడ్డి,సూరిబాబు, రావాడ నాగు, మాజీ మండల అధ్యక్షురాలు జుత్తుక సూర్యకుమారి, పెద్దపూడి ఎంఈఓ జివివి సత్యనారాయణ విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

అధ్వాన్నంగా మారిన రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి

వలిగొండ, అక్టోబర్ 1 (నిఘా న్యూస్): వలిగొండ మండలం ప్రొద్దుటూరు గ్రామం నుండి భీమ లింగం కత్వ వరకు అధ్వానంగా మారి రైతులకు తీవ్రంగా ఇబ్బంది కలిగిస్తున్న మట్టి రోడ్డుకు వెంటనే మరమ్మత్తులు చేపట్టి రైతులు ఇబ్బంది పడకుండా తమ పంట పొలాల నుంచి తీసుకొచ్చే దాన్యాన్ని మార్కెట్లోకి సేకరించే విధంగా వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా సభ్యులు మద్దెల రాజయ్య,సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామిలు డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం గ్రామ శాఖ 12వ మహాసభ ఏలే కృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా హాజరైన మద్దెల రాజయ్య, సిర్పంగి స్వామి మాట్లాడుతూ పొద్దుటూరు గ్రామం మీదుగా భీమ లింగం కత్వ వరకు ఉన్న మట్టి రోడ్డుపై అనేక మంది రైతులు నిత్యం వ్యవసాయ పనుల నిమిత్తం రాకపోకలు సాగిస్తున్నారని ఈ రోడ్డు ఎక్కడికక్కడ గుంతలు పడి రైతుల రాకపోకల విషయంలో మరియు తాము పండించిన పంటలను ట్రాక్టర్ల ద్వారా మార్కెట్లలోకి తీసుకొస్తున్న సందర్భంలో గుంతలు పడిన రోడ్డుపై ప్రయాణం చేయకుండా తీవ్రమైన ఇబ్బందులకు గురిచేస్తుందని వెంటనే ఈ రోడ్డుకు మరమ్మత్తులు చేసి రైతుల ఇబ్బందులను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పొద్దుటూరు నుండి లింగరాజు పల్లి గ్రామానికి వెళ్లే మట్టి రోడ్డు మూడు కిలోమీటర్ల మేరకు బీటీ రోడ్డుగా మార్చాలని డిమాండ్ చేశారు. పొద్దుటూరు వరకట్పల్లి గ్రామాల మధ్యన మూసి వంతెనపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేసి వర్షాకాలంలో రైతులు పడుతున్న ఇబ్బందులను తొలగించాలని గ్రామంలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు,పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్ చెశారు. గ్రామ మార్కెట్ స్థలం కోసం రైతులందరూ విరాళాలు సేకరించి చదును చేసిన ప్రభుత్వ భూమిని ఆక్రమణకు గురికాకుండా కాపాడాలని మార్కెట్ లో అన్ని సౌకర్యాలు కల్పిస్తూ మార్కెట్ నిర్మాణాన్ని చేపట్టాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు చీర్క శ్రీశైలం రెడ్డి,తుర్కపల్లి సురేందర్ మాట్లాడుతూ మండల కమిటీ సభ్యులు దుబ్బ లింగం,శాఖ కార్యదర్శి పలుసం లింగం, నాయకులు గోలనుకొండోజు స్వామి, పెద్ద బోయిన కాంతయ్య, బత్తుల నరసింహ,బొడ్డు శంకర్,బత్తుల పురుషోత్తం, పెద్దబోయిన భీమరాజు,కోరబోయిన కిరణ్ తదితరులు పాల్గొన్నారు. మహాసభ అనంతరం శాఖ నూతన కార్యదర్శిగా పలుసం లింగం సహాయ కార్యదర్శిగా పెద్ద బోయిన భీమరాజులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట పట్టణంలోని కోత మిషన్ బజార్ కి చెందిన సింగులూరు నాగరాజు తన తల్లి వెంకటలక్ష్మి పుట్టిన రోజు సందర్భంగా ఎప్పటికీ గుర్తుండిపోయే ఓ గిఫ్టు ఇవ్వాలనుకున్నాడు. అంతే అనుకున్నదే తడువుగా తన తల్లి రూపాన్ని గుండెలపై పచ్చబొట్టుగా ముద్రించుకొని వచ్చి తన తల్లి ఎదుట నిలుచున్నాడు. దీనితో తన రూపాన్ని కొడుకు గుండెలపై చూసిన ఆ తల్లి భావోద్వేగానికి లోనై కొడుకుని గుండెలకు హత్తుకుంది. ఎంతో బాధను భరించి గుండెలపై తల్లి రూపాన్ని పచ్చబొట్టుగా మలుచుకున్న కుమారుడి తీరు,తల్లిపై తనకున్న ప్రేమను చూసి స్థానికుల కళ్ళల్లో సైతం నీళ్ళు తెప్పించాయి. అభిమాన నటుల పచ్చబొట్టును కానీ, ప్రియురాలు పేరును పచ్చబొట్లుగా వేయించుకోవటం వారి వారి మన్నలను పొందటం సర్వసాధారణం.

-అశ్వారావుపేట, అక్టోబర్ 1 (నిఘా న్యూస్):

శ్రీ రాజీవ్ హై స్కూల్ లో దసరా సంబరాలు

ప్రొద్దుటూరు, అక్టోబర్ 1 (నిఘా న్యూస్): ప్రొద్దుటూరు పట్టణం గురవయ్య తోట వీధిలోని శ్రీ రాజీవ్ స్కూల్ కరస్పాండెంట్ సుధాకర్, చైర్మన్ రాజేష్ ఆధ్వర్యంలో మంగళవారం విజయదశమి పండగ సందర్భంగా ముందస్తు దసరా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ సుధాకర్ మాట్లాడుతూ భారతీయులంతా భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగ దసరా అమ్మవారి నవరాత్రులను ఎంతో ఘనముగా జరుపుకుని ఆమె అనుగ్రహాన్ని పొందాలని ప్రతి కుటుంబంలో అందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ప్రతి విద్యార్థి కూడా మంచి చదువులు చదివి ఉన్నతంగా జీవించాలని వివరించారు. దేవి నవరాత్రులకు సంబంధించిన అలంకారాలతో విద్యార్థులు పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా భక్తి పాటలకు నృత్యాలు ఎంతో చక్కగా విద్యార్థుల విద్యార్థులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ టెస్సి, సుధా, ప్రియాంక, రాధిక, పద్మావతి, మస్తాన్ బి,సల్మా, దయానా, ప్రసన్న, శిరీష రహమతున్నిసా విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరులో మెడికల్ కాలేజ్ ఏర్పాటుకు కృషి

టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి

ప్రొద్దుటూరు, అక్టోబర్ 1 (నిఘా న్యూస్): ప్రొద్దుటూరులో మెడికల్ కాలేజి ఏర్పాటుకు కృషి చేస్తున్నామని టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి తెలిపారు. మంగళవారం నెహ్రూ రోడ్డు లోని టిడిపి కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మల్యే వరదరాజుల రెడ్డి పలుమార్లు ముఖ్యమంత్రిని కలిసి ప్రొద్దుటూరులో మెడికల్ కాలేజ్ ఏర్పాటు గురించి అడిగారని తెలిపారు. మెడికల్ కాలేజ్ ఏర్పాటు కు అన్ని అర్హతలు ఉన్న ప్రొద్దుటూరు కు ఇవ్వకుండా పులివెందులలో పెట్టారని విమర్శించారు. మెడికల్ కాలేజ్ ఏర్పాటుపై వైద్య ఆరోగ్య శాఖ మంత్రితో సోమవారం మాట్లాడామని, ప్రయివేటు మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేసుకోడానికి ప్రభుత్వంతో మాట్లాడి రాయితీలు వచ్చేలా చేస్తామని వివరించారు. ఆరోగ్య శాఖ మంత్రి అన్ని విషయాలకు సుముఖత వ్యక్తం చేశారని, ప్రైవేటు యాజమాన్యాలతో ఒకరిద్దరితో మాట్లాడటం జరిగిందని, ప్రొద్దుటూరులో తగినంత ఆర్థిక స్తోమత ఉన్నవారు కాలేజ్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి, టిడిపి నాయకులు ఘంటశాల వెంకటేశ్వర్లు, కామిశెట్టి బాబు, జంబాపురం రామాంజనేయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి అరకటవేముల హరి నారాయణ నివాసంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ విందుకు వెళ్లారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర స్వామి శంకు చక్రాలతో కూడిన నామాలను మంత్రికి అందించి శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వంగల శశిభూషణ్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ కోనేటి కృష్ణ ప్రదీప్ రెడ్డి, ప్రొద్దుటూరు అసెంబ్లీ కో- కన్వీనర్ పర్లపాడు గౌరీ శంకర్, బీజేవైఎం జిల్లా సెక్రెటరీ పృథ్వి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

-ప్రొద్దుటూరు, అక్టోబర్ 1 (నిఘా న్యూస్):

ప్లాస్టిక్ దుష్ఫలితాల పై అవగాహన ర్యాలీ

ప్రొద్దుటూరు, అక్టోబర్ 1 (నిఘా న్యూస్): వైఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల, యోగి వేమన యూనివర్శిటీ విద్యార్థినీ విద్యార్థులు మంగళవారం స్వచ్ఛతాహి సేవా పథకం జాతీయ సేవా సంస్థ ద్వారా పరిసరాల పరిశుభ్రత ప్లాస్టిక్ వినియోగం, దుష్ఫరిణామాలు గురించి స్థానిక ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. భగత్ సింగ్ కాలనీ, హౌసింగ్ బోర్డు కాలనీలలో విద్యార్థిని విద్యార్థులతో పాటు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జాతీయ సేవా పథరం స్వచ్ఛతాహి సేవా సమన్వయ కర్త సంయుక్తాచార్యులు డాక్టర్ ఆర్.ప్రదీప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత అనేది జీవితంలో ముఖ్యభాగమని, మనతో పాటు మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన ప్రాణంతక వ్యాధులైన డెంగ్యు, తదితరాల నుంచి బయట పడవచ్చని చికెన్ గున్యా, మలేరియా లాంటి జ్వరాల నుంచి కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులతో పాటు భోధన, బోధనేతర సిబ్బంది, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

రక్తదానంతో మరొకరికి కొత్త జీవితం

ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.రవిశంకర్

తాండూరు, అక్టోబర్ 1 (నిఘా న్యూస్): ఒక యువకుని రక్తదానం పదిమంది చిన్నారుల ప్రాణాలు కాపాడుతుందని, డాక్టర్ల సూచనల ప్రకారం యువకులు రక్తదానం చేస్తుంటే శరీరంలో నూతన రక్తం ఉత్పత్తి అవుతుందని, తద్వారా యువకులు ఆరోగ్యంతో పాటు ఉత్సాహంగా ఉంటారని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దరిమీది రవిశంకర్ వెల్లడించారు. తాండూరు పట్టణ కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని రక్త నిధి విభాగంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దరిమీది రవిశంకర్ ఆధ్వర్యంలో, రక్త నిధి అధికారి డాక్టర్ మల్లికార్జున్ నిర్వహణలో జాతీయ రక్తదాతల దినోత్సవంను పురస్కరించుకుని రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దరిమీది రవి శంకర్ మాట్లాడుతూ రక్తదాన శిబిరంలో 9 మంది యువకులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారని తెలిపారు. రక్తదానం చేసిన వారికి ధ్రువీకరణ పత్రాలు అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.ఓ డాక్టర్ ఆనంద్ గోపాల్ రెడ్డి, సీనియర్ సయకులు శ్రీధర్ గౌడ్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి హుండీ లెక్కింపు

బీరంగూడ, అక్టోబర్ 1 (నిఘా న్యూస్): పటాన్ చెరు నియోజకవర్గం అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఉత్తర కాశీగా పేరుపొందిన బీరంగూడ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో మంగళవారం హుండీ లెక్కింపును నిర్వహించారు. శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్ బైస సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో దేవదాయ శాఖ ఉమ్మడి మెదక్ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్, ఈఓ శశిధర్ సమక్షంలో ఆరు నెలలకు సంబంధించిన హుండీ లెక్కింపును నిర్వహించారు. స్వామి వారి హుండీ ఆదాయం రూ.9,20,092 (తొమ్మిది లక్షల ఇరవై వేల తొంబై రెండు) వచ్చినట్టు వారు తెలిపారు. ఈ హుండీ ఆదాయాన్ని ఆలయ అభివృద్ధికి కేటాయిస్తామని వారు తెలిపారు. శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారికి నిత్య పూజలు అందిస్తూ, ఆలయ అభివృద్ధికి నిరంతరం పాటుపడుతూ భక్తులకు అన్ని సౌకర్యాలు అందజేస్తున్నామని ఆలయ చైర్మన్ బైస సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ డైరెక్టర్లు రమేష్ యాదవ్, మహేష్ కుమ్మరి, మల్లేష్, ఎల్లన్న, లక్ష్మీనారాయణ, ఆలయ సీనియర్ అసిస్టెంట్ శ్రీధర్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ మల్లికార్జున్ రెడ్డి, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

కులగణన చేసి పంచాయతీ ఎన్నికల్లో.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలి

రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం డిమాండ్

భువనగిరి, అక్టోబర్ 1 (నిఘా న్యూస్): కుల గణన చేసి స్థానిక సంస్థలు పంచాయతీ ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని బీసీ విద్యార్థి సంఘం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఖ్య నాయకులుగా సామాజిక వేత్త బట్టు రామచంద్రయ్య బీసీ సంఘం జిల్లా నాయకులు గుండెబోయిన సురేష్, పాల్గొన్నారు. బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీ రాందేవ్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీ ప్రకారం కులగణన చేసి స్థానిక సంస్థల్లో పంచాయతీ ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామన్నారు. అలాగే కామారెడ్డి డిక్లరేషన్ హామీను అమలు చేయాలి లేకుంటే యుద్ధమే ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో రాష్ట్రాన్ని అగ్నిగుండం చేస్తామన్నారు.60 శాతం ఉన్న బీసీలు రాజకీయంగా 12 శాతం దాటలే ఇదెక్కడి ప్రజాస్వామ్యం ఇది అటవీక న్యాయం ఎమ్మెల్యేలు మీరే ఎంపీలు మీరే మంత్రులు మీరే ముఖ్యమంత్రి మీరే బీసీలు సర్పంచులు ఎంపీటీసీ, జడ్పిటిసి లు అయితే గిట్ల ఓర్వలేరా బీసీ రిజర్వేషన్ పెంచుటకు న్యాయపరమైన చిక్కులు ఎలాంటివి లేవన్నారు. పక్క రాష్ట్రం బీహార్లో 69 శాతం తమిళనాడులో 70 శాతం అమలవుతుంటే ఇక్కడ ఎందుకు సాధ్యం కాదన్నారు. హామీలు ఇచ్చి తప్పించుకుందామంటే మరో తెలంగాణ ఉద్యమాన్ని చూస్తారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ ఇవ్వాలి

కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రాష్ట్రంలో సమగ్ర కులగణన నిర్వహించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో తీర్మానం చేసి చేతులు దులుపుకోవాలని కాంగ్రెస్ పెద్దలు చూడటం అత్యంత దుర్మార్గం అన్నారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం కులగణన చేసి, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచకుండా ఎన్నికలకు వెళ్తే బీసీలు కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెబుతారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. దేశ వ్యాప్తంగా కులగణన చేస్తామని రాహుల్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో చెప్పినందుకే కాంగ్రెస్ పార్టీకి 99 ఎంపీ సీట్లు దక్కిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గతంలో బీసీలను మోసం చేసినందుకే దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారానికి దూరమైందన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇప్పుడు కూడా మరోసారి బీసీలను మోసం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూస్తున్నారని, అదే జరిగితే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో పుట్టగతులు లేకుండా పోతుందని అన్నారు. ఇప్పటికైనా అసెంబ్లీలో కులగణన బిల్లు ప్రవేశపెట్టి, చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. కులగణనలో దేశానికి ఆదర్శంగా నిలిచిన బీహార్ రాష్ట్రాన్ని మోడల్ గా తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. అవసరమైతే కులగణన విధివిధానాల కోసం ఒక నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని అన్నారు. ఏది ఏమైనా కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచైనా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేసేలా బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు వచ్చేలా కుల సంఘాలన్నీ ఏకతాటి మీదిగా ఉండి పని చేయాలన్నారు. ఈ సమావేశంలో బీసీ సంఘం జిల్లా నాయకులు గుండెబోయిన సురేష్, సామాజికవేత బట్టు రామచంద్రయ్య, బీసీ విద్యార్థి సంఘం నాయకులు వట్టెం మధు, చిన్నం సాగర్, ఎలేష్,యశ్వంత్ గౌడ్,దిరావత్ అఖిల్ నాయక్, మల్లికార్జున్ నాగరాజు, పవన్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

టీకాలను సకాలంలో అందించాలి

వైద్యాధికారిణి డాక్టర్.అవంతి

కింగ్ కోటి, అక్టోబర్ 1 (నిఘా న్యూస్): ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉంటూ, చిన్నారులకు ఇచ్చు వ్యాధి నిరోధక టీకాలను సకాలంలో అందే విధంగా కృషి చేయాలని వైద్యాధికారిణి డాక్టర్ అవంతి వెల్లడించారు. కింగ్ కోటి క్లస్టర్ పరిధిలోని డి. బి. ఆర్ రైస్ మిల్స్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిణి డాక్టర్ అవంతి అధ్యక్షతన ఆశా డే ను పురస్కరించుకుని ఆశా కార్యకర్తలతో, ఆరోగ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీనియర్ ప్రజా ఆరోగ్య అధికారి డాక్టర్ సాయి బాబా తోడ్పాటుతో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామని వివరించారు. అనంతరం సభను ఉద్దేశించి మాట్లాడుతూ ఆసుపత్రి పరిధిలోని గర్భం దాల్చిన మహిళలకు సమయానుసారంగా వైద్య పరీక్షలు అందే విధంగా వైద్య సిబ్బంది చూడాలన్నారు. మహిళా గర్భం దాల్చిన వెంబడే మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కార్డులో తప్పనిసరిగా పేరు నమోదు చేయాలని వెల్లడించారు. మహిళలు గర్భం దాల్చిన నాటి నుండి, వారు ప్రసవం అయినంతవరకు వారి ఆరోగ్య విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. గర్భిణీ స్త్రీలు అందరూ ప్రభుత్వ ఆసుపత్రులలోనే ప్రసవాలు చేసుకునే విధంగా వారికి, వారి కుటుంబ సభ్యులకు చైతన్య పరచాలని స్పష్టం చేశారు. బాలింత సందర్శనలు విధిగా చేయాలని

పునరుద్ధరించారు. ప్రతి బుధవారం, ప్రతి శనివారం చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరి వేయించాలని సూచించారు. ఇంటింటికి సందర్శించి జ్వర లక్షణాలు ఉన్న వారిని గుర్తించి, వారికి తగిన వైద్య సేవలు అందే విధంగా కృషి చేయాలన్నారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు అన్ని సకాలంలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. నెలలోపు నిర్వహించిన ఆరోగ్య కార్యక్రమాల వివరాల నివేదికను సూచించిన తేదీలలో పిహెచ్ఎన్ కు సమర్పించాలని స్పష్టంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్.ఎన్ విజయలక్ష్మి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మోత్కూరు మున్సిపాలిటీకి.. పూర్తి స్థాయి కమిషనర్ ను నియమించాలి

మోత్కూరు, అక్టోబర్ 1 (నిఘా న్యూస్): మోత్కూరు నూతన మున్సిపాలిటీలో రోడ్డు వెడల్పులో భాగంగా రోడ్డును,డ్రైనేజీ వ్యవస్థను మున్సిపల్ అధికారులు ఇష్టానుసారంగా పనులు నిర్వహిస్తున్నారని,ఒక ప్లానింగ్ అనేది లేకుండా భవిష్యత్తులో మోత్కూరు ప్రజలు ఇబ్బందులు పడే విధంగా పనులు నిర్వహిస్తున్నారని విద్యార్థుల రాజకీయ పార్టీ యాదాద్రి జిల్లా అధ్యక్షులు ఎడ్ల నరేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో జరుగుతున్న అక్రమాలపై యాదాద్రి జిల్లా కలెక్టర్ కి పలుమార్లు ఫిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో సోమవారం రాష్ట్ర కమిషనర్ అండ్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ విపి గౌతమ్ కుమార్ కు ఫిర్యాదు చేశామన్నారు. ఏక్కడ

మంజూరు అయిన రోడ్లు అక్కడ వేయకుండా తమకు నచ్చిన చోట వేసుకుంటున్నారని,40 ఫీట్ల రోడ్డు కాస్త 30 ఫీట్లు,32 ఫీట్లు 35 ఫీట్లు వాళ్లకు నచ్చిన విధంగా మొఖం చూసి బొట్టు పెడుతున్నారని, సామాన్యుల ఇంటి ముందు ఖచ్చితంగా 40 ఫీట్లు తీసేదాకా వదలలేదని సామాన్యులకు ఒక న్యాయం రాజకీయ నాయకులకు, పలుకుబడి ఉన్న వ్యక్తులకు న్యాయమని ఆయన ప్రశ్నించారు. మోత్కూర్ మున్సిపాలిటీకి పూర్తిస్థాయి కమిషనర్ ని,టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ను నియమించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

మండల టాపర్స్ గా వీరబల్లి విద్యార్థులు

రాయచోటి, అక్టోబర్ 1 (నిఘా న్యూస్): జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయిలో జరిగిన చెకుముకి విజ్ఞాన శాస్త్ర ప్రతిభా పరీక్షలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వీరబల్లి విద్యార్థులు వై.జోషిత్ రెడ్డి, ఎం.వెంకట లావణ్య, కే.భువనేశ్వర్ రెడ్డిలు ప్రథమ స్థానంలో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పేరయ్య గారి పల్లివిద్యార్థులు మోక్షిత, అశోక్, అజయ్ లు ద్వితీయ స్థానంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెమ్మర్థివాండ్ల పల్లి విద్యార్థులు జగదీష్, విష్ణువర్ధన్‌బాబు,రెడ్డి శేఖర్ నాయుడు, తృతీయ స్థానంలో నిలిచారని అన్నమయ్య జిల్లా అసోసియేట్ సైన్స్ ఆఫీసర్ పల్లం రామచంద్ర తెలిపారు. మండల స్థాయిలో ప్రథమ ద్వితీయ స్థానంలో వచ్చిన పాఠశాలల విద్యార్థులు అక్టోబర్ 27వ తేదీన జిల్లా విద్యా శిక్షణ సంస్థ రాయచోటిలో జరిగే పరీక్షకు హాజరు కావాలని తెలిపారు. అనంతరం విద్యార్థులకు జ్ఞాపికలను ప్రశంసా పత్రాలను వీరబల్లి ఎంపీడీవో మల్లేశ్వరి అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మల్లేశ్వరి మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి ప్రతిభా పరీక్షలలో ప్రతిభ కనబరచాలంటే ఏకాగ్రత, దీర్ఘకాలిక అభ్యాసం, సృజనాత్మకమైన ఆలోచనలు, సమాజం పట్ల సరైన అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. సమకాలీన సమాజంలో పౌరులు ఎదుర్కొనే సవాళ్లను విజయవంతంగా స్వీకరించాలంటే మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందరూ అందిపుచ్చు కోవాలని తద్వారా తమ జీవితాలను సుఖవంతంగా మార్చుకోవాలని సూచించారు. వీరందరికీ వీరబల్లి రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు సురేంద్ర రెడ్డి బహుమతులను ప్రధానం చేశారు. ఇలాంటి కార్యక్రమాలకు తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని వారు తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. రెడ్డయ్య మాట్లాడుతూ ప్రతిభా పరీక్షలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని తమ జ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక మండల నాయకులు శివారెడ్డి,మధుసూదన్ రాజు, జన విజ్ఞాన వేదిక రిసోర్స్ పర్సన్ జి.రాజశేఖర్, వివిధ పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెబ్బేరు స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ రావుల

పెబ్బేరు, అక్టోబర్ 1 (నిఘా న్యూస్): పెబ్బేరు మండల పోలీస్ స్టేషన్ ను మంగళవారం ఎస్పీ రావుల గిరిధర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది పని తీరు,వారి సమస్యలపై ఆరా తీశారు. సాంకేతికంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి వృత్తి నైపుణ్యం పెంచుకోవాలని సూచించారు. కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలు, స్టేషన్‌లోని సిబ్బంది వివరాలు, రికార్డుల నిర్వహణ, స్టేషన్ కేసుల స్థితిగతులు,పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలు జరిగే ప్రాంతాలు, శాంతిభద్రతలు, సంఘ వ్యతిరేక కార్యకలాపాల గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది పోలీస్ స్టేషన్ లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని క్రైమ్ రేటును మరింత తగ్గించేందుకు కృషి

చేయాలని, కేసులను త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు తగు న్యాయం జరిగేలా పనిచేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో కొత్త సమస్యలు ఉత్పన్నం కాకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి అని తెలిపారు. మండలంలో దొంగతనాల కట్టడిపై దృష్టి పెట్టాలి. సాయంత్రం వేళల్లో రోడ్డుపై విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ లు నిర్వహించాలని అన్నారు. అనంతరం ఇటీవల దొంగతనం జరిగిన బస్టాండ్ ఎదురుగా ఉన్న ఎస్బిఐ ఏటీఎంను పరిశీలించారు. నిందితులను త్వరగా పట్టుకోవాలని ఎస్ఐ, సీఐలను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఎస్పి వెంకటేశ్వరరావు, కొత్తకోట సిఐ రాంబాబు, పెబ్బేరు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి, మరియు పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రాణి తిరుమల దేవి కాలేజీలో స్వచ్ఛతాహి సేవ

ప్రొద్దుటూరు, అక్టోబర్ 1 (నిఘా న్యూస్): పట్టణం లోని మైదుకూరు రోడ్డు లో ఉన్న రాణి తిరుమల దేవి కాలేజీ లో మంగళవారం స్వచ్ఛతాహి సేవ ముగింపు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ విద్యార్థిని విద్యార్థులు కళాశాల ప్రాంగణంలో ఉన్న చెత్తా చెదారాన్ని శుభ్రం చేశారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ఎల్ తరుణ్ ఇంద్ర శేఖర్, ప్రిన్సిపల్ టి. చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్వచ్ఛత హి సేవ పక్షోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విద్యార్థిని విద్యార్థులు 15 రోజులపాటు సుదీర్ఘంగా అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొని గాంధీజీ కలలుగన్న స్వచ్ఛభారత్ ఆశయ సాధనలో భాగస్వాములై మంచి సేవా దృక్పథాన్ని అలవర్చుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్.వెంకటేశ్వర్ రెడ్డి, విద్యార్థినీ విద్యార్థులు, డైరెక్టర్ సుబ్బారాయుడు, ఏవో రాజు కళాశాల ఎన్ఎస్ఎస్ లీడర్ ఎస్.దీక్షిత్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో క్రీడలపై ప్రత్యేక శ్రద్ధ

బాలాపూర్, అక్టోబర్ 1 (నిఘా న్యూస్): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ క్రీడాకారులను ప్రోత్సహిస్తోందని పీసీసీ కార్యదర్శి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే యెల్మేటి అమరేందర్ రెడ్డి అన్నారు. ఆయన తాహెర్ అహ్మద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యంఐఏ ఛాంపియన్స్ ట్రోఫీ సీజన్ 4 క్రికెట్ టోర్నమెంటును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వంగేటి మధుసూదన్ రెడ్డి, అచన శ్రీనివాస్, సర్వర్ అలీ, నవాబ్ ఖాన్, అబ్దుల్ కలీం, ఆసిఫ్, జిలాని, సలీం తదితరులు పాల్గొన్నారు

లార్డ్స్ పాఠశాలలో బతుకమ్మ వేడుకలు

బాలాపూర్, అక్టోబర్ 1 (నిఘా న్యూస్): వినాయక హిల్స్ లోని లార్డ్స్ స్కూల్ లో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మెన్ సిద్దాల బీరప్ప ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన పండుగ బతుకమ్మ అని అన్నారు. ఈ వేడుకలో వైస్ చైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ శ్రీలత, డీన్ సతీష్, ఇంచార్జీలు జ్యోతిర్మయి, ఉదయ్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఒలంపియా స్కూల్లో బతుకమ్మ సంబరాలు

తూప్రాన్, అక్టోబర్ 1 (నిఘా న్యూస్): మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ పరిధిలో గల ఒలంపియా ఇంటర్నేషనల్ స్కూల్లో మంగళ వారం అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలను జరుపుకున్నారు. బతుకమ్మ విశిష్టతను పిల్లలకు ఏయే రోజు బతుకమ్మను చేస్తారో తెలిపేలా ప్రదర్శించి మన సాంప్రదాయాల గురించి పూర్తిగా విద్యార్థిని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, స్కూల్ చైర్మన్, జనార్దన్ రెడ్డి, వైస్ చైర్మన్, జైపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్, జోగి రెడ్డి, కరస్పాండెంట్, సౌరీలమ్మ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి పాల్గొని బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు.

నారాయణపేట జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ ఉల్లంఘన దారులపై, కేసులు నమోదు చేసి, 21 వాహనాలను ఆర్టీవో రాసి పంపియడం జరిగిందని ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. వాహనాలకు సరైన పత్రాలు కలిగి ఉండి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని లేదని ఎడల వాటిని సీజ్ చేసి ఆర్టీవోకు అప్పగించడం జరుగుతుందని కావున వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని పోలీసు వారికి సహకరించాలని ఎస్ఐ కోరారు.

-నారాయణపేట అక్టోబర్ 1 (నిఘా న్యూస్):

బ్రిలియంట్ స్కూల్ లో బతుకమ్మ వేడుకలు

డోర్నకల్, అక్టోబర్ 1(నిఘా న్యూస్): తెలంగాణ మహిళలు ఆట పాటలతో 9 రోజులపాటు నిర్వహించు బతుకమ్మ వేడుకలను బ్రిలియంట్ హై స్కూల్ కరస్పాండెంట్ వకంతుల అప్పారావు, ఆధ్వర్యంలో స్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయ బృందం డీజే పాటలతో మొదటి రోజు బతుకమ్మ వేడుకలను మంగళవారం మున్సిపల్ కేంద్రంలోని బ్రిలియంట్ స్కూల్ ఆవరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ అప్పారావు మాట్లాడుతూ పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులు బాల్యం నుంచే విద్యార్థులకు గుర్తుండిపోయే విధంగా బతుకమ్మ వేడుకలను చేశామని తెలిపారు.

రాష్ట్ర హ్యాండ్ బాల్ పోటీలకు దీపిక

ధర్మపురి, అక్టోబర్ 1 (నిఘా న్యూస్): నియోజకవర్గం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఇటీవల జరిగినటువంటి ఎస్ జిఎఫ్ హ్యాండ్ బాల్ సెలక్షన్ ట్రయల్స్ లో ధర్మారం మండలం సాయి మణికంఠ మోడ్రన్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న పి.దీపిక ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ జైన రమాదేవి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటుగా క్రీడలు కూడా అవసరమని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ జైన సురేష్ కుమార్, మేనేజింగ్ డైరెక్టర్ లు పిఈటి లు సాయికుమార్,అశ్విని విద్యార్థిని అభినందించారు. తను రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడానికి సహకరించి నటువంటి పీఈటీలు, పాఠశాల యాజమాన్యంకు విద్యార్థిని కృతజ్ఞతలు తెలిపారు.

వ్యవసాయ విస్తరణ అధికారుల నిరసన

మోత్కూరు, అక్టోబర్ 1 (నిఘా న్యూస్): మండలంలోని పాటిమట్ల రైతువేదిక నందు వ్యవసాయ విస్తరణ అధికారుల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు సోమవారం వ్యవసాయ విస్తరణ అధికారులు రైతునేస్తం-దృశ్యమాధ్యమ కార్యక్రమ విధులకు హాజరై నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్త పరిచారు. అధికారులు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఒక వ్యవసాయ విస్తరణ అధికారి 5 వేల ఎకరాలకు గాను ప్రస్తుతం 8-9 వేల ఎకరాలకు ఒక వ్యవసాయ విస్తరణ అధికారి పని చేస్తున్నరన్నారు. ఇటీవల ప్రభుత్వం తీసుకువచ్చిన డిజిటల్ పంటల సర్వేతో వ్యవసాయ విస్తరణ అధికారులకు సర్వే తలనొప్పిగా మారిందని, ఇందుకు గాను వ్యవసాయ విస్తరణ అధికారుల డిమాండ్ లలో భాగంగా పొరుగు రాష్ట్రం అయిన ఆంధ్రప్రదేశ్ లో ప్రతి వెయ్యి ఎకరాలకు ఒక గ్రామ వ్యవసాయ సహయకులను నియమించినట్లుగా మన రాష్ట్రంలోను గ్రామ వ్యవసాయ సహయకులని నియమించాలని కోరారు. వ్యవసాయ అధికారులు రైతులకు మరింత సేవలందించే అవకాశం ఉంటుందన్నారు. ఏఈఓ జెఏసి ప్రకటించిన నిరసన కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వి.కీర్తి,టి. గోపీనాథ్,అంబటి వేణు, అశోక్,వ్యవసాయ విస్తరణ అధికారులు,రైతులు పాల్గొన్నారు.

నాగారం ఇంచార్జ్ కమిషనర్ గా నాగమణి

నాగారం, అక్టోబర్ 1 (నిఘా న్యూస్): నాగారం మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ గా ఎ.నాగమణి మంగళవారం బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్ లతో కలసి పుష్పగుచ్చంతో సాదరంగా స్వాగతం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, మున్సిపల్ మేనేజర్ కె.చంద్రశేఖర్, డిప్యూటీ ఇంజనీర్ సుదర్శన రఘు కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యంతో చదివితే ఉజ్వల భవిష్యత్తు

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

జిన్నారం, అక్టోబర్ 1 (నిఘా న్యూస్): విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదివితే బంగారు భవిష్యత్తుకు అడుగు పడుతుందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం జిన్నారం ప్రభుత్వ కళాశాలలో ఏర్పాటు చేసిన ఫ్రెషర్స్ డే వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో కళాశాల విద్య అత్యంత కీలకమని అన్నారు. భవిష్యత్తుకి పునాది వేసే కళాశాల విద్యను శ్రద్ధతో అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విజ్ఞప్తి చేశారు. కళాశాల అభివృద్ధి గతంలో సిఎస్ఆర్ నిధులు కేటాయించామని గుర్తు చేశారు. కార్పొరేట్ కళాశాలకు దీటుగా కళాశాలను తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్డే కృష్ణ, పిఎసిఎస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, కళాశాల ప్రిన్సిపల్ కృష్ణకుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

అమర హాస్పటల్ లో.. ప్రపంచ హృదయ దినోత్సవ వేడుకలు

తిరుపతి, అక్టోబర్ 1 (నిఘా న్యూస్): ప్రముఖ మల్టిస్పెలిటీ హాస్పటల్ అయిన తిరుపతి అమర హాస్పటల్ నందు ప్రపంచ హృదయ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా అనేక రకాల అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు, రోగులకు ప్రపంచ హృదయ దినోత్సవం ప్రాముఖ్యతను తెలియజేశారు. ఇందులో భాగంగా తిరుపతి అలిపిరి బైపాస్ రోడ్ నందు అమరా హాస్పిటల్ ఆధ్వర్యంలో, "యూజ్ హార్ట్ ఫర్ యాక్షన్" అనే థీమ్‌ను ఉపయోగించి 5కే "వాకథాన్" ఈవెంట్‌ను నిర్వహించింది.నగరంలో గుండె ఆరోగ్యంపై అవగాహన కల్పించడం కోసం, ఈ హృదయ ఆరోగ్య అవగాహన "వాకథాన్" అలిపిరి నుండి జూ పార్క్ వరకు నిర్వహించబడింది. దీనిని డాక్టర్ రమాదేవి (మేనేజింగ్ డైరెక్టర్), డాక్టర్ వెంకట శివకృష్ణ (హెచ్ఓడి, కార్డియాలజిస్ట్) డాక్టర్ మోహన్ (కార్డియాలజిస్ట్), డాక్టర్.రవికుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా అమర హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా.

రమాదేవి గౌరినేని మాట్లాడుతూ భారతదేశంలో ముఖ్యంగా తిరుపతిలో గుండె జబ్బులు ప్రమాదకర స్థాయిలో పెరుగుతున్నాయి. అనారోగ్యకరమైన జీవనశైలి ఎంపికలు భారతీయ జనాభాలో మధుమేహం, రక్తపోటు ప్రమాదాన్ని పెంచాయి, వారిని గుండె సంబంధిత వ్యాధులకు గురిచేస్తున్నాయి. ఈ వ్యాధి తీవ్రతను మనం గమనించి, ప్రజల ప్రాణాలను కాపాడేందుకు తక్షణ నివారణ చర్యలు చేపట్టాల్సిన సమయం ఆసన్నమైంది. కావున ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. అమరా హాస్పిటల్ "వాకథాన్" ప్రచారం ఉద్దేశ్యం ఏమిటంటే, పొగాకుకు నో చెప్పడం, చక్కెర స్థాయిలను నిర్వహించడం, ఒత్తిడిని తగ్గించడం, శారీరకంగా చురుకైన జీవనశైలిని నడిపించడం వంటి అలవాట్లను అవలంబించడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలి మార్పులపై అవగాహన కల్పించడం, ప్రతి గుండె చప్పుడు విలువతో గుండె జబ్బుల నివారణ గురించి పాల్గొనేవారికి అవగాహన కల్పించడంలో అమరా హాస్పిటల్స్ బృందం ప్రశంసనీయమైన చర్య తీసుకుంది.

గాయపడ్డ హెూంగార్డు.. మృతి చెందాడంటూ దుష్ప్రచారం తగదు

- సోషల్ మీడియా తీరుతో బాధపడుతున్న తాండ్ర గోపాల్ కుటుంబం
- తెలంగాణ రాష్ట్ర హెూంగార్డుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు పుప్పాల అశోక్

హైదరాబాద్, అక్టోబర్ 1 (నిఘా న్యూస్): హెూంగార్డు గోపాల్ మరణించినట్టుగా పలు సోషల్ మీడియా మాధ్యమాలలో జరుగుతున్న తప్పుడు ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర హెూంగార్డుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు పుప్పాల అశోక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రచారాల వల్ల ఆ కుటుంబం మరింత బాధ పడుతుందని, వాస్తవాలు తెలుసుకోకుండా అసత్యాలను ప్రచారం చేయకూడదని విజ్ఞప్తి చేశారు. సంగారెడ్డి జిల్లా ఇంద్రకరణ్ పోలీస్ స్టేషన్ లో డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్న హెూంగార్డ్ తాండ్ర గోపాల్ గత నెల 26న మల్కాపూర్ చెరువులో అక్రమ భవన నిర్మాణ కూల్చివేత క్రమంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విధులు నిర్వహిస్తుండగా ప్రమాదవశాత్తు భవనం పేల్చివేయడంతో రాయి వేగంతో గోపాల్ తలకు తాకి తీవ్ర గాయాలయ్యాయని అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో మెరుగైన చికిత్స కోసం గచ్చిబౌలిలోని ఏఐజి హాస్పిటల్ కు తరలించినట్లు తెలిపారు. గోపాల్ కుటుంబానికి అండగా ఉండి చికిత్స చేయిస్తున్న సంగారెడ్డి జిల్లా ఎస్పీ రూపేష్ కు, ఇంద్రకరణ్ పోలీస్ స్టేషన్ సీఐ, ఎస్ఐలకు కృతజ్ఞతలు తెలిపారు. గోపాల్ పూర్తి స్థాయిలో కోలుకొని మళ్ళీ విధులు నిర్వహించే వరకు ప్రభుత్వ యంత్రాంగం అండగా నిలబడాలన్నారు. వారికి కావలసిన అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా రాష్ట్ర హెూంగార్డుల ఆర్థిక స్థితిగతులను పరిగణలోకి తీసుకొని ఆరోగ్య భద్రత ఉద్యోగ భద్రత సౌకర్యం కల్పించాలన్నారు. గత 5 సం.లుగా పెండింగ్ లో ఉన్న యూనిఫామ్ అలావెన్స్ విడుదల చేయాలన్నారు. రాబోయే దసరా, దీపావళి పండుగలను దృష్టిలో పెట్టుకొని సకాలంలో వేతనాలు అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

హిందూ సనాతన ధర్మ వ్యాప్తికి కృషి

జాతీయ హిందూ వాహిని సంఘటన్

ఆంధ్రప్రదేశ్ అధికార ప్రతినిధిగా సుకుమార్ రాజు

తిరుపతి, అక్టోబర్ 1 (నిఘా న్యూస్): భారతదేశంలో హిందూ సనాతన ధర్మ వ్యాప్తికి జాతీయ హిందూ వాహిని సంఘటన్ సంస్థ విశేషంగా కృషి చేస్తుందని ఆ సంస్థ జాతీయ అధ్యక్ష కార్యదర్శులు రమేష్ చంద్ ద్వివేది నవీన్ చంద్ర శుక్ల, దక్షిణ భారతదేశ ఇంచార్జ్ కృష్ణ కిషోర్ లు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రం నిజామాబాద్ జిల్లా నందిపేట్ లోని కేదారేశ్వర ఆశ్రమంలో జరిగిన జాతీయ మహాసభల సందర్భంగా వారు ప్రసంగించారు. సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా తిరుపతికి చెందిన సుకుమార్ రాజును ప్రకటించారు. రెండు రోజులపాటు జరిగిన ఈ మహాసభలలో 22 రాష్ట్రాలకు చెందిన జాతీయ హిందూ వాహిని సంఘటన్ ప్రతినిధులు హాజరయ్యారు. పలువురు పీఠాధిపతులు సాధు పొంగవులు హాజరై ప్రసంగిస్తూ హిందూ దేశ ఆధ్యాత్మికతను విశ్వవ్యాప్తం చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. భారత దేశంలో సనాతన ధర్మాన్ని క్షేత్రస్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయాలని ఇందుకు ప్రతి హిందువు కంకణ బద్ధులై కృషి చేయాలి అన్నారు. భవిష్యత్తు తరాల అభివృద్ధికి భారతదేశ ఔన్నత్యానికి సనాతన ధర్మ వ్యాప్తికి హిందూ భావ జాలాలను ప్రతి ఇంటి గడపకు చేరేలా ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా ఆశ్రమ పీఠాధిపతి

రాములు మహారాజ్ ఆతిథ్యమిచ్చి జాతీయ హిందూ వాహిని సంఘటన ప్రతినిధులను ఘనంగా సన్మానించారు. పలు రాష్ట్రాల అధ్యక్ష కార్యదర్శులను అధికార ప్రతినిధులను నియమించారు. దక్షిణ భారతదేశంలో సనాతన ధర్మ వ్యాప్తికి ప్రతి భారతీయుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా రాష్ట్రీయ హిందూ వాహిని సంఘటన ఆధ్వర్యంలో అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలను సనాతన ధర్మ వ్యాప్తికి ప్రణాళికబద్ధంగా వ్యవహరించి కృషి చేయనున్నట్లు అధ్యక్ష కార్యదర్శులతో పాటు ఆంధ్రప్రదేశ్ అధికార ప్రతినిధి సుకుమార్ రాజు ప్రకటించారు. జిల్లాల వారీగా కమిటీలను నియమించ నున్నట్లు పేర్కొన్నారు.

రోడ్లపై పేరుకు పోతున్న మట్టి కుప్పలు

అంబర్ పేట, అక్టోబర్ 1 (నిఘా న్యూస్): జిహెచ్ఎంసి అంబర్ పేట సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో రోడ్లపై పేరుకు పోతున్న వర్కం మట్టిని తరలించడంలో రాంకీ అధికారులు, సిబ్బంది పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు సర్వత్రా వెల్లువెత్తుతున్నాయి. దీంతో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు మట్టంతా రోడ్లపై విస్తరిస్తూ ప్రమాదాలు జరుగుతున్నాయి. సర్కిల్ పరిధిలోని అంబర్ పేట్, బాగ్ అంబర్ పేట్, గోల్నాక, నల్లకుంట, కాచిగూడ, హిమాయత్ నగర్ డివిజన్ల పరిధిలో ప్రతినిత్యం పారిశుధ్య కార్మికులు రోడ్లపై పేరుకు పోయిన చెత్తాచెదారాన్ని, మట్టిని శుభ్రం చేస్తారు. చెత్తను జిహెచ్ఎంసి సిబ్బంది ఎప్పటి కప్పుడు తరలిస్తూ, మట్టిని కుప్పగా మాత్రం రోడ్డు పక్కన వేస్తుంటారు. ఈ మట్టిని రాంకీ సిబ్బంది తమ లారీలలో

ఎప్పటికప్పుడు తరలించాల్సి ఉంటుంది. అయితే రాంకీ సిబ్బంది మట్టిని రోజుల తరబడి తరలించడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. దీంతో మట్టి రోడ్లపైకి విస్తరిస్తూ, డ్రైనేజీలోకి వెళ్తూ సమస్యలు తలెత్తు తున్నాయి. రోడ్లపై కుప్పలు కుప్పలుగా పేరుకు పోతున్న మట్టి కారణంగా ద్విచక్ర వాహనదారులు జారి కింద పడుతూ ప్రమాదాలకు గురవుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. వర్షాలకు మట్టెంత డ్రైనేజీల్లోకి వెళ్లి మురుగు సమస్య తలెత్తుతుందని వారు చెబుతున్నారు. అదేవిధంగా వినాయక నిమజ్జనం సందర్భంగా జిహెచ్ఎంసి సిబ్బంది చెట్ల కొమ్మలను సరికి కుప్పలుగా వేయడం జరిగింది. పలుచోట్ల రోడ్లపై పడి ఉన్న కొమ్మలను కూడా రాంకీ సిబ్బంది తరలించలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

తెలుగుదేశంలో చేరిన వైసిపి కౌన్సిలర్లు

కండువా కప్పి ఆహ్వానించిన నంద్యాల ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి

ప్రొద్దుటూరు, అక్టోబర్ 1 (నిఘా న్యూస్): వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి 14వ వార్డ్ కౌన్సిలర్ జిలాన్ భాష, 38వ వార్డు కౌన్సిలర్ పల్లా రమాదేవి వైసీపీ పార్టీని వీడి ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని టిడిపి కార్యాలయంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి చేర్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యమని నమ్మి వైసీపీ కౌన్సిలర్లు పార్టీలో చేరడం అభినందనీయమన్నారు. వీరిని పార్టీలోకి మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నామన్నారు. పార్టీ పై నమ్మకంతో వైసిపి వీడి వచ్చిన కౌన్సిలర్లకు అన్ని విధాలుగా అండగా ఉండి, వారి వార్డుల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. వైసిపి పార్టీ మునిగిపోయే పడవ అని, సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని దోచుకుని అప్పులపాలు చేశారన్నారు. సూపర్ సిక్స్ పథకాల్లో దీపావళికి ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తామని, ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణానికి కూడా త్వరలోనే ప్రవేశపెడతామన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు చంద్రబాబుపై నమ్మకం ఉంచి భారీ మెజార్టీతో గెలిపించినందుకు సూపర్ సిక్స్ పథకాలను తప్పక అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి, టిడిపి నాయకులు సీఎం సురేష్ నాయుడు, ముక్తియర్, ఈవి సుధాకర్ రెడ్డి, చౌటపల్లి లక్ష్మిరెడ్డి, అరవ మునివర, తదితరులు పాల్గొన్నారు.

వావిలాలపల్లిలో గల కాకతీయ టెక్నో పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థినులు, ఉపాధ్యాయునిలు విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో ఆనందంగా బతుకమ్మ సంబరాలలో పాల్గొన్నారు. ఈ సందర్భగా పాఠశాల ప్రిన్సిపాల్ జార్జి రెడ్డి మాట్లాడుతూ ముందస్తు బతుకమ్మ వేడుకలు జరపడం ద్వారా పిల్లలకు మన పండుగ ప్రాముఖ్యతను వివరించారు. ఈ వేడుకలో పాఠశాలలోని ఉపాధ్యానీయులు స్వరూపరాణి, మహేశ్వరి, సౌజన్య, కావ్యరాణి ఇతర ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.

-కరీంనగర్, అక్టోబర్ 1 (నిఘా న్యూస్):

చదువు కోసం సాత్వికకు సాయం

ఏటూరునాగారం, అక్టోబర్ 1 (నిఘా న్యూస్): మండలం లోని బూటారం గ్రామానికి చెందిన కుడుముల సాత్విక ఆశ్రమ ఉన్నత పాఠశాల ఆకులవారి ఘణపురంలో పదో తరగతి ఉత్తీర్ణులై ఇంటర్ సిఓఈ భద్రాచలంలో పూర్తిచేసి, ఇటీవల జరిగిన నీట్ కౌన్సిలింగ్ లో డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి మెడికల్ కాలేజీ హైదరాబాద్ లో ఎంబిబిఎస్ సీట్ పొందినది. కాగా సాత్విక ఆదివాసీ,పేదింటి అమ్మాయి కావడం ఆ చదువులతల్లి ఆర్థిక ఇబ్బందులతో తన కల సకారం కాదేమోనని బెంగతో బాధపడుతూ దాతలు సహాయం చేయగలరని వేడుకోగా స్పందించిన కన్నాయిగూడెం మండలం ముప్పనపల్లి గ్రామ సహాయనిధి టీం దాతల సాయంతో 11 వేల రూపాయలు జమచేసి ఇట్టి డబ్బులను మంగళవారం భూటారంలోని విద్యార్థిని ఇంటికి వెళ్లి ఇవ్వడం జరిగిందని, అంతేకాకుండా సాత్వికకు సాయ సహకారాలు అందించిన దాతలకు సహాయనిధి అధ్యక్షులు అబ్బు సతీష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయనిధి సభ్యులు విజయ్, కిరణ్ పాల్గొన్నారు.

స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

ధర్మపురి, అక్టోబర్ 1 (నిఘా న్యూస్): నియోజకవర్గం ధర్మారం మండలంలో స్మార్ట్ కిడ్స్ ప్లే స్కూల్ ఆవరణలో ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ బుదారపు మహేందర్ బతుకమ్మ సంబరాలకు ఏర్పాట్లు చేయగా మహిళా ఉపాధ్యాయులు,విద్యార్థినిలు కలిసి రంగురంగుల పూలతో బతుకమ్మలు పేర్చి బతుకమ్మ పాటలు పాడుతూ బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బుదారపు రమాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ఛతా హి సేవ

మంగపేట, నవంబర్ 1 (నిఘా న్యూస్): ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపురం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు గజ్జి శ్రీనివాస్ నిర్వహించడం జరిగింది. కాగా ఇట్టి కార్యక్రమం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాన్ని గ్రామంలోని అధికారయంత్రాంగం,ప్రజలు,యువత కలిసికట్టుగా శ్రమదానాలు చేస్తూ పరిసర ప్రాంతాలలోని ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని కోరారు. అంతేకాకుండా తడిచెత్త, పొడిచెత్తపై ప్రజలకు, గృహిణిలకు అవగాహన కల్పించడం, సైడ్ డ్రైనేజీలలో దోమలు ప్రబలకుండా చూడడం లాంటి కార్యక్రమాలు చేపట్టాలనిఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పీఈటి నరేష్,ఉపాధ్యాయ బృందం, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు వావిలాల కిషోర్ కుమార్, రవితేజ, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఫ్యామిలీ డిజిటల్ కార్డుల సర్వేపై సమీక్ష

కలెక్టర్లతో మంత్రి పొంగులేటి, సీ.ఎస్ శాంతికుమారి విడియో కాన్ఫరెన్స్

సంగారెడ్డి, ఆగష్టు 1(నిఘా న్యూస్): రాష్ట్రంలో ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీ కోసం ప్రయోగాత్మకంగా ఈ నెల 3వ తేదీ నుండి పైలెట్ ప్రోగ్రామ్ కింద చేపట్టనున్నా మని ప్రయోగాత్మక ఈ సర్వేను పక్కాగా జరిపించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి సూచించారు. మంగళవారం రాష్ట్ర అధికారిక కార్యలయం నుంచి విడియో జిల్లా కలెక్టర్ల తో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సంధర్భంగా రెవెన్యు శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఫ్యామిలీ డిజిటల్ కార్డుల సర్వే, నగరాలు, పట్టణ ప్రాంతాల విస్తరణ ప్రతిపాదనలు, భూముల క్రమబద్ధీకరణ (ఎల్ ఆర్ ఎస్) దరఖాస్తుల సత్వర పరిష్కారం, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపులు అర్హులైన లబ్ధిదారుల ఎంపిక, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు సజావుగా జరుగాలని తెలిపారు.డిజిటల్ కార్డుల జారీ కై ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రెండు గ్రామాలలో ప్రయోగాత్మక సర్వే నిర్వహించాలన్నారు. అర్బన్ నియోజకవర్గా లై యితే,రెండు వార్డులు/డివిజన్లు ఎంపిక చేయాలని సూచించారు. ఇంటింటి పరిశీలన చేపట్టి, ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను సమగ్రంగా పరిశీలించాలన్నారు. ఈ నెల 8వ తేదీ నాటికి సర్వేను పూర్తి చేయాలని సూచించారు. 9న స్క్రూటినీ జరిపి, 10వ తేదీన సర్వేకు సంబంధించిన అన్ని అంశాలతో సమగ్ర నివేదిక పంపించేలా చర్యలు ఉండాలని పేర్కొన్నారు. కలెక్టర్లకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. ప్రతి కేంద్రంలోనూ అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఎలాంటి సమస్యలు, ఇబ్బందులకు తావులేకుండా ధాన్యం సేకరణ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని అన్నారు. జిల్లా కేంద్రం నుంచి కలేక్టర్ అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, డిపిఓ సాయిబాబా, మునిసిపల్ కమీషనర్లు, ఆర్‌డిఓలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

మహిళలను గౌరవించడం నేర్చుకోండి

- మాజీ మున్సిపల్ చైర్మన్ ను హెచ్చరించిన
- మున్సిపల్ చైర్ పర్సన్ జ్యోతి
- కౌన్సిల్ సమావేశానికి సమయానికి రాకుండా ఆరోపణలు చేయడం అర్థరహితం

తూప్రాన్, అక్టోబర్1 (నిఘా న్యూస్): తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు సర్వసభ్య సమావేశంలో మహిళా చైర్ పర్సన్, కౌన్సిలర్లను గౌరవించాలని మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో తెలిపారు. ఇందులో భాగంగా ఆమె మాట్లాడుతూ మహిళా చైర్ పర్సన్, కౌన్సిలర్లను అవమానపరిచే విధంగా మాట్లాడిన మున్సిపల్ మాజీ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్‌పై పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరించారు. మహిళా చైర్ పర్సన్ అయినా నన్ను మాజీ చైర్మన్ రవీందర్ గౌడ్ నిన్ను అని ఏకవచనంతో సంబోధించడం సబాపు కాదని బాధ్యత కలిగిన కౌన్సిలర్లు ఈ విధంగా మాట్లాడడం సహేతుకం కాదన్నారు. మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించే కౌన్సిల్ సమావేశానికి కౌన్సిలర్లు అందరూ సమయానికి వచ్చి, ప్రజా సమస్యలపై మాట్లాడాలన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నుకోబడిన నన్ను అనుభవం లేని, అసమర్థ చైర్ పర్సన్ అని సంబోధించడం సరికాదన్నారు. మీరు చైర్మన్ గా ఉన్న సమయంలో ఎప్పుడైనా ఎజెండాలోని అంశాలను ప్రస్తావించి చర్చించిన సందర్భం లేదన్నారు. మున్సిపల్ కార్యాలయంలోని శానిటేషన్ పారిశుద్ధ్య అవుట్ సోర్సింగ్ కార్మికులను బెదిరించడాన్ని తప్పుపట్టారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్ మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సాధారణ సమావేశంలో సమయానికి రాకుండా ఇష్టం వచ్చిన సమయానికి వచ్చి మున్సిపల్ చైర్మన్ కమిషనర్ సిబ్బందిని ఇబ్బందులకు గురి చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

మూసీ మే లూటో... ఢిల్లీ మే బాటో

- దోపిడి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ నైజం
- న్యాయం కోసం పది కోట్లయినా బిఆర్ఎస్ ఖర్చు పెడుతుంది
- బుల్డోజర్లను ఐక్యంగా అడ్డుకోవాలి
- మూసీ బాధితులకు కేటీఆర్ భరోసా

అంబర్‌పేట, అక్టోబర్ 1(నిఘా న్యూస్): ఇండ్లను కూల్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం బుల్డోజర్లను పేదల బస్తీలకు పంపితే వస్తే మీరంతా ఒక్కటై అడ్డుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. అంబర్ పేట నియోజకవర్గం గోల్నాకలోని న్యూతులసీరామ్ నగర్‌లో మంగళవారం ఎమ్మెల్యే కాలేరు పర్యటించి మూసీ బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం, ప్రజా పాలన పేరుతో పేదలకు ఇల్లు కట్టిస్తామని మాయ మాటలు చెప్పి కాంగ్రెస్ సర్కార్ గద్దెనెక్కింది అన్నారు. కానీ అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇళ్ళను కూల్చి నేలమట్టం చేస్తుందని మండిపడ్డారు. పేదల ఇళ్లను బొందలగడ్డలు చేసి అక్కడ మాల్స్ కడతామంటే ఊరుకునేది లేదని కేటీఆర్ హెచ్చరించారు. సీఎం రేవంత్ హైదరాబాద్ ప్రజలకు బతుకమ్మ, దసరా పండుగ ఆనందం లేకుండా చేస్తున్నారని విమర్శించారు. ఎప్పుడు అధికారులు వచ్చి ఇళ్లు కూల్చివేస్తారోనని ప్రజలు భయంతో ఉన్నారని ఆవేదన వ్యక్తంచేశారు. హైదరాబాద్ ప్రజలు తమకు ఓట్లు వేయలేదని పగబట్టి పేదోళ్ల ఇళ్లను కూల్చి వేస్తున్నారని ఆరోపించారు. 'మూసీ మే లూటో ఢిల్లీ మే బాటో' ఇదే కాంగ్రెస్ వైఖరి అని విమర్శించారు. నిజంగా ప్రభుత్వం మూసీ సుందరీకరణ చేయాలనుకుంటే బాధితులకు మూడు రెట్లు పరిహారం, ఉద్యోగం, డబ్బులు ఇవ్వాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. పోలీసులు గరీబోళ్ల మీద జులుం చేస్తే బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక మిత్తితో సహా చెల్లిస్తామని హెచ్చరించారు. రూ.10ఒకోట్లు ఖర్చయినా సరే మూసీ బాధితుల తరపున న్యాయపరంగా తాము కొట్టాడుతామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, మహమూద్ అలీ, శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, సుధీర్ రెడ్డి, మాగంటి గోపీనాథ్, లక్ష్మారెడ్డి, కౌశిక్ రెడ్డి, కార్పొరేటర్‌లు దూసరి లావణ్య గౌడ్, విజయ్ కుమార్ గౌడ్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

మూటలో మహిళ శవం.. వీడిన హత్య కేసు మిస్టరీ

- చెడు వ్యసనాలే ప్రాణం తీశాయి
- అక్రమ సంబంధమే అంతం చేసింది
- మహిళా మర్డర్ కేసులో వివరాలు వెల్లడించిన షాద్ నగర్ ఏసిపి

షాద్‌నగర్, అక్టోబర్ 1(నిఘా న్యూస్): మూటలో మహిళను చంపి ఆమె శవాన్ని బ్లాంకెట్లో చుట్టి ప్లాస్టిక్ కవర్లో డ్రైనేజీ పక్కన పడేసిన మహిళా హత్య కేసు మిస్టరీలో షాద్ నగర్ పోలీసులు పురోగతి సాధించారు. కేవలం మూడు రోజుల్లోనే కేసులోని మిస్టరీని ఛేదించి నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో సంచలనం సృష్టించిన "మూటలో మహిళా శవం" హత్య కేసు వివరాలను షాద్ నగర్ ఏసిపి ఎన్.సిహెచ్ రంగస్వామి మంగళవారం మీడియాకు వెల్లడించారు.

చెడు వ్యసనాలే ప్రమాదకరం..

గత నెల 27వ తేదీ రాత్రి అంబేద్కర్ కాలనీలో నివాసం ఉంటున్న ఒంటరి మహిళ కన్నా భాగ్యలక్ష్మి అలియాస్ లక్ష్మి (40) హత్యకు గురైంది. ఆమె శవాన్ని ఓ బ్లాంకెట్‌లో చుట్టి ప్లాస్టిక్ కవర్లో వేసి ఫరూక్ నగర్ శ్రీనివాస కాలనీలో ఓ డ్రైనేజ్ పక్కన మూటగట్టి పడేశారు. దీంతో అదే కాలానికి చెందిన స్థానికుడు మహమ్మద్ సాదిక్ పోలీసులకు సమాచారం అందజేయడంతో పోలీసులు రంగంలోకి దిగారు. సెప్టెంబర్ 28వ తేదీన స్థానిక ఏసిపి ఎన్. సీహెచ్ రంగస్వామి, పట్టణ సీఐ విజయ్ కుమార్ తదితర పోలీసు సిబ్బంది సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకున్నట్లు ఏసిపి రంగస్వామి మీడియాకు తెలిపారు. చెడు వ్యసనాలకు అలవాటు పడి దురాశతో కన్నా భాగ్యలక్ష్మిని గద్వాల జిల్లా చాగాపురం గ్రామానికి చెందిన వడ్డే పరమేష్ (43) ఆమెతో అక్రమ సంబంధం ఏర్పాటు చేసుకొని ఆ తర్వాత అరతులం బంగారం కోసం ఆశపడి ఆమెను గొంతు పిసికి హత్య చేశాడని ఏసీపీ వివరించారు.

కేటీఆర్ సాక్షిగా కార్పొరేటర్‌కు అవమానం

కుర్చీ లేక గంటసేపు స్టేజిపై నిలబడి ఉన్న కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్

అంబర్‌పేట, అక్టోబర్ 1(నిఘా న్యూస్): బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సాక్షిగా ఆ పార్టీ అంబర్ పేట కార్పొరేటర్ విజయకుమార్ గౌడ్‌కు అవమానం జరిగింది. మంగళవారం గోల్నాక న్యూ తులసీ రామ్ నగర్ మూసీ పరివాహక ప్రాంతాల్లో కేటీఆర్ పర్యటించిన విషయం తెలిసిందే. ముందుగా మూసీ బాధితులను పరామర్శించిన కేటీఆర్ అక్కడ ఏర్పాటు చేసిన బస్తీ సభలో పాల్గొన్నారు. అయితే ఈ బస్తీ సభలో స్థానిక అంబర్ పేట కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్‌కు తీరని అవమానం జరిగిందని పలువురు కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు. స్టేజిపై కేటీఆర్‌తో మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు చోట మోట నాయకులు కుర్చీలలో కూర్చున్నారు. అదే పార్టీకి చెందిన కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్‌కు ఎవరు కూర్చోవడానికి సీటు ఆఫర్ చేయలేదు. దీంతో గంట సేపు స్టేజిపై వెనక లైన్‌లో ఆయన నిలబడే ఉండాల్సి వచ్చిందని కార్యకర్తలు తెలిపారు. ఈ విషయాన్ని గమనించిన ఎవరు లేసి ఆయనకు కుర్చీని ఇవ్వలేదని వారంటున్నారు. నగరంలోని ఇతర ప్రాంతాల్లో నుంచి వచ్చిన చోట మోట నాయకులు కుర్చీలో దర్జాగా కూర్చోగా, పక్కనే ఉన్న అంబర్ పేట డివిజన్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న కార్పొరేటర్‌కు కూర్చోవడానికి కుర్చీ ఇవ్వకపోవడం పట్ల వారు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

మూసి బఫర్ జోన్‌లో అక్రమ లే అవుట్

- స్థలాలు కొన్నవారికి ఇంటి నిర్మాణ అనుమతి పత్రాల బహుమానం
- జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన ఘట్కేసర్ బిజెపి ప్రధాన కార్యదర్శి ప్రభంజన్

కాచివానిసింగారం, అక్టోబర్ 1 (నిఘా న్యూస్): మూసి ప్రక్షాళనపై నగరంలో ఓ పక్క ఆందోళనలు జరుగుతుంటే, ఓ మహానుభావుడు కాచివాని సింగారంలోని మూసి బఫర్ జోన్‌లో ఏకంగా లేఅవుట్ వేసి ప్లాట్లను విక్రయించడం చర్చనీయాంశంగా మారింది. ఈ వ్యవహారంపై ఘట్కేసర్ మండల బిజెపి ప్రధాన కార్యదర్శి ప్రభంజన్ గౌడ్,జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసి తక్షణం చర్యలు చేపట్టాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. బఫర్ జోన్‌లో లే అవుట్ చేసి అమ్మడమే కాదు, ఇంటి నిర్మాణాలకు అనుమతులు సైతం అందజేయడం పట్ల బిజెపి నేతలు ఆందోళన వ్యక్తపరిచారు. శివారు మున్సిపాలిటీలలో గ్రామ పంచాయతీలను విలీనం చేసే దశలో కాంగ్రెస్ నేతలు పంచాయతీ కార్యదర్శులతో ఒక్కసారిగా వందల సంఖ్యలో ఖాళీ అనుమతుల మంజూరు పత్రాలపై సంతకాలు తీసుకుని అవసరమైనప్పుడు వాటిని నింపి స్థలాలు కొన్నవారికి అందజేస్తున్నారని ప్రభంజన్ ఆరోపించారు. ఈ వ్యవహారంపై అధికారులను, వివరణ అడిగితే తమకు సంబంధం లేదని కార్యదర్శి, అధికారంలో వున్న నాయకులు చెబుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తపరిచారు. కాచి వాని సింగారంలో ప్రభుత్వ స్థలాలను అధికారులతో కలిసి ఫలహారంగా అమ్ముకుంటున్నారని, బేరసారాలకు దిగి స్థలాలను అమ్ముకుంటూ బోగస్ పట్టా సర్టిఫికెట్లను అందజేస్తున్నారని ఆయన ఆరోపించారు. అంతటితో ఆగకుండా మూసిని సైతం చెరబడుతున్నారని బఫర్ జోన్ సర్వేనెంబర్ 98,99 లో సుమర్ గా 3 ఎకరాలు లేఅవుట్ చేసి ప్లాట్లను అమాయకులకు విక్రయిస్తున్నా, రెవిన్యూ అధికారులు మౌనం వహించడం పట్ల ఆయన అభ్యంతరం వ్యక్తపరిచారు. అదే విధంగా ఈ వ్యవహారంపై కలెక్టర్ దృష్టి సారించి కాంగ్రెస్ నేతల అండదండలతో మోసాలకు పాల్పడుతున్న బిల్డర్ల నుండి అమాయక ప్రజలను కాపాడాలని ఘట్కేసర్ మండల బిజెపి ప్రధాన కార్యదర్శి ప్రభంజన్ గౌడ్ కోరారు.

ఎదురెదురుగా... ద్విచక్ర వాహనాలు ఢీ కొని ముగ్గురి మృతి

సింగరేణి, అక్టోబర్ 1 (నిఘా న్యూస్): సింగరేణి మండల పరిధిలోని భాగ్యనగర్ తండా పంచాయతీ బొట్రాసికుంట వద్ద ఇల్లందు, కారేపల్లి ప్రధాన రహదారి మార్గంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు.ఒకరికి తీవ్రమైన గాయాలు అయ్యాయి. ఈ సంఘటనలో గుట్ట కింద గ్రామానికి చెందిన ఉండం సూర్యనారాయణ, ఉండం సుగుణ భార్యాభర్తలతో పాటు సోలార్ ప్లాంట్‌లో పనిచేస్తున్న ఇంజనీర్ వెంకటేష్ ప్రమాద స్థలంలోనే మృతి చెందారు. సింగరేణి సంస్థకు చెందిన సోలార్ ప్లాంట్‌లో పనిచేస్తున్న ఇంజనీర్ వెంకటేష్ అహ్యా తండాకు చెందిన డీజే రాజు ఇరువురు మోటార్ బైక్ పై వస్తున్న క్రమంలో బొడ్రాస్ కుంట వద్ద భార్య భర్తలను మోటార్ సైకిల్ పై వస్తున్న వారు ఢీ కొనగా ఈ ప్రమాదం జరిగింది.ఈ ఘటనలో తీవ్ర గాయాల పాలైన రాజును ఇల్లందు ప్రభుత్వాసుపత్రికి తరలించి వైద్యం అందజేస్తున్నారు. దీనికి సంబంధించి కారేపల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్టిఐ సమాచారం.. ఇవ్వని అధికారులపై పోలీసు కేసు పెట్టవచ్చు

సిఐటియు కడప జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి

కడప, అక్టోబర్ 1 (నిఘా న్యూస్): ఆర్టీఐ దరఖాస్తు ద్వారా సమాచారం అడిగిన తరువాత మా దగ్గర ఇంతే సమాచారం ఉంది అంటూ కొంత సమాచారం ఇచ్చి మిగిలింది మా వద్ద లేదని ఇస్తున్నారు. ఉద్యోగులు అలా లేదు అనే ముందు అట్టి ఫైళు ఏమైయ్యాయి కనబడని ఫైళ్లు పోయిన ఫైళ్లు గురించి పోలీస్ ఫిర్యాదు చేశారా లేదా చేయకపోతే ఎందుకు చేయలేదు అంత నిర్లక్ష్యంగాఎందుకు వ్యవహరించారో, ప్రశ్నించవచ్చని కడప జిల్లా సిఐటియు అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి వివరించారు. ఉద్యోగ బాధ్యతల్లో తమ వంతు కర్తవ్యం నిర్వర్తిస్తున్నారా లేదా అలా పోలీసు కంప్లైంట్ ఇవ్వని అధికారి పై ఆర్టీఐ దరఖాస్తుదారుడు కేసులు పెట్టవచ్చునని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నాయి. అయినా ఎందుకు ఇంత నిర్లక్ష్యం? ఫైళ్లు పోయినా చర్యలు లేవా? ఉంటే ఎటువంటి చర్యలు తీసుకుంటారు. ఆర్టిఐ దరఖాస్తు దారులకు అడిగిన సమాచారం కొంత ఇచ్చి మిగిలిన సమాచారం ఇవ్వని పక్షంలో అట్టి సమాచారం వారి వద్ద లేదని భావించి వారిపై పోలీసు ఫిర్యాదు చేయవచ్చు. ఈ విషయం స్వయంగా సమాచార కమిషన్ వారు తెలిపారు. ఇకపై ఆర్టీఐ కార్యకర్తలు గుర్తు ఉంచుకొని అట్టి అధికారులపై చర్యలు కోసం పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేయవచ్చని కడప జిల్లా సిఐటియు అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి వెల్లడించారు.

హక్కులను కొల్లగొడుతున్న కార్మిక చట్టాలు

- ముగిసిన ఏఐటియుసి శిక్షణా తరగతులు
- ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్

ఖమ్మం, అక్టోబర్ 1(నిఘా న్యూస్) పాలకుల కార్మిక వ్యతిరేక విధానాలు,మారిన కార్మిక చట్టాల నేపథ్యంలో శ్రమ దోపిడీ పెరుగుతుందని ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్ తెలిపారు.పాలక వర్గాలు కార్పొరేట్ శక్తుల తొత్తుగా మారాయని అనేక దశాబ్దాల పాటు పోరాడి సాధించుకున్న హక్కులు ఇప్పుడు కనుమరుగై మోడీ సర్కార్ కబంధ హస్తాల్లో చిక్కుకున్నాయని ఆయన తెలిపారు. ఏఐటియుసి శిక్షణా తరగతులు మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ప్రారంభమయ్యాయి. శిక్షణ తరగతులకు ముందు ఏఐటియుసి పతాకాన్ని యూసుఫ్ ఆవిష్కరించారు.ఏఐటియుసి జిల్లా నాయకులు రావిశివరామకృష్ణ ప్రిన్సిపల్గా వ్యవహరించిన ఈ శిక్షణా తరగతుల్లో ఏఐటియుసి చరిత్ర, కార్మిక చట్టాలు అనే అంశంపై యూసుఫ్ బోధించారు. 1920లో ఆవిర్భావించిన ఏఐటియుసి స్వాతంత్ర్య పోరాటంలో అలుపెరుగని పాత్ర పోషించిందని సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని కోరింది మొదట ఏఐటియుసి అని యూసుఫ్ తెలిపారు.స్వాతంత్ర్య ఉద్యమానికి ముందు ఆ తర్వాత స్వాతంత్ర్య భారత దేశంలోను అలుపెరుగని పోరాటాలతో హక్కులను సాధించిన ఘనత ఏఐటియుసికి దక్కుతుందన్నారు. ఎన్డీఏ పాలనలో కార్మిక హక్కులు హరించబడుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక చట్టాల సవరణ పేరుతో యాజమాన్యాల క్రింద కార్మికులు బానిసలుగా పనిచేయాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు.

మోడీకి కార్పొరేట్ల రక్షణ తప్ప కార్మిక సంక్షేమం తెలియదని ఆయన తెలిపారు. సంఘటిత, అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు తమ హక్కుల కోసం పోరాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ప్రపంచీకరణ, మతోన్మాదం, కార్మిక చట్టాల సవరణ ఇప్పుడు అత్యంత వేగంగా ఈ ప్రభుత్వం అమలు చేస్తుందని దీనిని ప్రతిఘటించేందుకు సమరశీల పోరాటాలకు కార్మిక వర్గం సిద్ధం కావాలన్నారు.కార్మిక సంఘాలు, యాజమాన్యాలు, పాలకులు అనే అంశాన్ని ఏనుగు వెంకటేశ్వరరావు బోధించారు.పాలకులు కార్మికులను కాదని యాజమాన్యాలకు వత్తాసు పలుకుతున్నాయని శ్రమకు తగిన వేతనం ఇప్పించడంలో విఫలమవుతున్నాయన్నారు. గతంలో కార్మిక చట్టాలు అత్యంత పదునుగా ఉండడంతో శ్రమకు తగిన రీతిలో కాకపోయినా కనీసం సగమైనా వేతనం లభించేదని ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు.కార్మికుల సంక్షేమాన్ని చూడాల్సిన పాలకులు యాజమాన్యాల సంక్షేమాన్ని చూస్తున్నారని యాజమాన్యాలకు వేల కోట్ల రాయితీలు ప్రకటిస్తున్నా ప్రభుత్వాలు కార్మికుల గురించి ఆలోచించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి శింగు నర్సింహారావు, రాష్ట్ర నాయకులు బి.జి క్లెమెంట్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గాదె లక్ష్మి నారాయణ,తోట రామాంజనేయులు, ఏఐటియుసి జిల్లా నాయకులు నిమ్మటూరి రామకృష్ణ, వీరునాయక్,రాంబాబు, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com